నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

చత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్ -ఏడుగురు నక్సలైట్లు మృతి

న్యూఢిల్లీ, మే 23 :ఛత్తీస్ గఢ్ లో మరోసారి భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గత రెండు నెలల వ్యవధిలో ఛత్తీస్ గఢ్ లో జరిగిన మూడో ఎన్ కౌంటర్ ఇది. ఈ ఎదురుకాల్పుల్లో ఏడుగురు నక్సల్స్ మృతి చెందారు. 12 మందికి పైగా మావోయిస్టులు గాయపడ్డారు. దండకారణ్యంలో మావోయిస్టులు కీలక సమావేశం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. దంతేవాడ-బీజాపూర్ సరిహద్దుల్లో భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తుండగా, మావోలు కాల్పులు జరిపారు. భద్రతా బలగాలు కూడా దీటుగా స్పందించి ఎదురు కాల్పులతో బదులిచ్చాయి. ఉదయం మొదలైన ఈ ఎన్ కౌంటర్ ఇప్పటికీ కొనసాగుతున్నది. కాగా, పారిపోయే ప్రయత్నంలో ఉన్న పలువురు మావోయిస్టులను భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

చురక

ఎన్నికల్లో విద్వేషం
ఎంతపొంగి పారిందో
నిరోధించే ఈసి ఎంత
నిస్సత్తువగా మారిందో

నేడు ఇక చివరి దశ
నియంత్రణ చేసే దరువు
నేటి దాక రెచ్చగొట్టిన
నేతలపై చర్య కరువు

-వేల్పుల నారాయణ

హైదరాబాద్ శుక్రవారం 24-5-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:227 పేజీలు:6 వెల: రూ.1/-

ఓటింగ్ సక్సెస్ చేశాం.. ఇక కౌంటింగ్‌పై దృష్టి పెట్టండి

-సీఈవో ముఖేష్ కుమార్ మీనా

న్యూఢిల్లీ, మే 23 :చెదురుమదురు సంఘటనలు మినహా అందరి సమిష్టి కృషితో ఈ నెల 13 న రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందన్నారు ఎపి ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4న జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకుని విజయవంతంగా నిర్వహించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆయన కోరారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన నేడు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఓట్ల లెక్కింపుకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే చేసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపులో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సంబంధిత వివరాలను అంటే ఏ రోజున, ఎన్ని గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతున్నది అనే వివరాలను రాతపూర్వకంగా సంబంధిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు ముందుగానే తెలియజేయా లన్నారు. పాత్రికేయులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.

అసెంబ్లీ, లోక్ సభ కౌంటింగ్ కు వేర్వేరు ఏర్పాట్లు

స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు పోలింగ్ యంత్రాలను తరలించే మార్గాలు, అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లడానికి వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలు రాకుండా ఉండటానికి బారికేడ్లతో పాటు సూచికల బోర్డులను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లెక్కింపు కేంద్రంలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు వేరు వేరుగా పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి ఓట్ల లెక్కింపు టేబుళ్లను ఏర్పాటు చేయాలన్నారు.

ముందుగా పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపు..

ఈవిఎంలు ఓపెన్ చేయడానికి ముందే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరపాలని అధికారులను కోరారు.. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆ తదుపరే ఈవీఎంల వారీగా పోల్ అయిన ఓట్లను లెక్కించాలన్నారు. ఓట్ల లెక్కింపుకు సుశిక్షితులైన సిబ్బందిని నియమించుకోవాలని, వారికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ముందుగానే నిర్వహించాలన్నారు.

సుశిక్షిత సిబ్బందిని నియమించుకోండి..

అదే విధంగా హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్స్ ను కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్కోర్‌లో ఎప్పటి కప్పుడు డేటా ఎంట్రీకి సుశిక్షితులైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది మొబైల్ ఫోన్స్ డిపాజిట్‌కు ప్రత్యేకంగా కౌంటర్లను కూడా ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, అనధికార వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగణాల్లోకి అనుమతికుంచకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు.

స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచల భద్రత

ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో పటిష్టమైన మూడు అంచెల భద్రత కొనసాగుతున్నదని, అయితే స్ట్రాంగ్ రూమ్‌లకు సీలు వేసిన తలుపులు, సెక్యూరిటీ కారిడార్లను కవర్ చేసేలా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును, కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసిన సీసీ కెమెరాల పనితీరును నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. భద్రత పర్యవేక్షణపై పోలీసు అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్, మే 23 :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెం టరీ పరీక్షలు రేపటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తారు. వార్షిక పరీక్షల్లోనూ విద్యా ర్థులకు ఇదే వెసులుబాటు కల్పించారు. శుక్రవారం నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలు ఉదయం 9:05 గంటలు, మధ్యాహ్నం 2 : 25గంటల వరకు వచ్చేవారిని పరీక్ష రాసేందుకు అనుమతి స్తారు. ఆ తర్వాత వచ్చేవారిని అస్సలు అనుమతించరు.

జూన్ 3 వరకు జరిగే ఈ పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2 : 30 గంటల నుంచి సాయంత్రం 5 : 30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు నిర్వహిస్తారు. మొత్తం 4.6 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయ నున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 900 పరీక్షాకేంద్రాలను ఇంటర్‌బోర్డు ఏర్పాటు చేసింది. విద్యార్థులు https://tsbie.cgg.gov.inÚని వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ప్రధాని పదవి కోసం అప్పుడే ఇండియా కూటమిలో కీచులాట

-ప్రధాని మోడీ ఎద్దేవా

మహేంద్రగఢ్(హర్యానా) మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రానున్న ఐదు సంవత్సరాలలో ఐదుగురు ప్రధాన మంత్రుల గురించి ప్రతిపక్ష ఇండియా కూటమి మాట్లాడుతోందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ఆవు పాలు ఇవ్వక ముందే కూటమిలో నెయ్యి కోసం కీచులాట మొదలైందని మోడీ ఎద్దేవా చేశారు. ఆరవ దశ ఎన్నికల ప్రచారం గడువు ముగియడానికి కొన్ని గంటల ముందు ఆయన హర్యానాలోని మహేంద్రగఢ్‌లో ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు దళితులు, గిరిజనుల రిజర్వేషన్లను ఎవ్వరూ లాక్కోలేరని ప్రకటించారు. ఎన్నికలలో మీరు దేశ ప్రధాన మంత్రిని మాత్రమే ఎంపిక చేసుకోవడం లేదని, దేశ భవిష్యతును కూడా నిర్ణయిస్తున్నారని ఆయన ప్రజలనుద్దేశించి స్పష్టం చేశారు. మీరు స్వయంగా చూసి తెలుసుకున్న మీ సేవకుడు మోడీ ఒక పక్క, ఎవరో కూడా తెలియని వ్యక్తి మరో పక్క ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు.కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కళగంతో కూడిన ఇండియా కూటమిపై ధ్వజమెత్తుతూ అది పూర్తిగా మతతత్వ, కులతత్వ, వారసత్వ కూటమని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కాలంలో అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని అనుమతించలేదని మోడీ ఆరోపించారు. ఐదేళ్లలో ఐదుగురు ప్రధాన మంత్రులు ఉంటారని ఇండియా కూటమి మాట్లాడుతోందని ఆయన విమర్శించారు. 1990 దశకంలో హర్యానాలో బిజెపి కోసం తాను పనిచేసిన రోజులను ఆయన గుర్తు చేసుకుంటూ, హర్యానా తన పట్ల చాలా ప్రేమ చూపిందని, తనకు ఇక్కడి ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయని మోడీ తెలిపారు. హర్యానా అభివృద్ధి ఆగదని తాను హామీ ఇస్తున్నానని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ చేసిన పాపాలను కడిగేందుకు గత పదేళ్లు చాలా కష్టపడ్డామని ఆయన వ్యాఖ్యానించారు. తమ ఓటమికి ఎవరిని నిందించాలో ఇండియా కూటమి అప్పుడే సాకులు వెతకడం మొదలు పెట్టిందని ఆయన విమర్శించారు. హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న(శనివారం) పోలింగ్ జరగనున్నది. గురువారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది.

కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు.. నలుగురు మృతి

థానే(మహారాష్ట్ర) మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); లోని థానే జిల్లా లోని కెమికల్ ఫ్యాక్టరీలో గురువారం మధ్యాహ్నం సంభవించిన పేలుడులో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 56 మంది గాయపడ్డారు. ముంబైకి 40 కిమీ దూరంలో థానే జిల్లా డొంబివిలి ఎంఐడిసి (మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఫేస్ 2 ఏరియాలో అముదాన్ కెమికల్ ఫ్యాక్టరీలో గురువారం మధ్యాహ్నం 1.40 ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. ఇంతవరకు నాలుగు మృతదేహాలను వెలికి తీయ గలిగారు. అవి గుర్తు పట్టలేనంతగా మాడి బొగ్గయ్యాయని కల్యాణ్ తహశీల్దార్ సచిన్ షెజాల్ చెప్పారు.ఈ ప్రమాద ప్రభావం ఆ ప్రాంతంలోని ఐదు కంపెనీలపై పడింది. రాష్ట్ర పారిశ్రామిక మంత్రి ఉదయ్ సామంత్, స్థానిక ఎంపీ శ్రీకాంత్ షిండే, ఎమ్ఎల్ఎ రాజుపాటిల్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే గాయపడిన వారికి వైద్యఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని ప్రకటి ంచారని సామంత్ విలేఖరులకు వెల్లడించారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం వారం రోజుల్లో అందుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. పేలుడు శబ్దం కిలోమీటర్ దూరం వరకు వినిపించిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. పరిసరాల్లోని భవనాల గాజు కిటికీలు పగుళ్లు ఇచ్చాయి. చాలా ఇళ్లు ధ్వంసమయ్యాయి.

చెడు రాజకీయాలు మంచిది కాదు.. మంత్రివర్గం నుంచి జూపల్లిని బర్తరఫ్ చేయాలి : కేటీఆర్

వనపర్తి, మే 23 : హత్యా రాజకీయాలు తెలంగాణకు మంచిది కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. నాలుగు నెలల కాలంలోనే ఇద్దరి హత్యలకు కారణమైన మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో బొడ్డు శ్రీధర్ రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

శ్రీధర్ రెడ్డి హత్యకు జూపల్లి కృష్ణారావే బాధ్యత వహించాలి. ఇది మొదటి హత్య కాదు. పేరుకేమో ప్రజాపాలన.. చేస్తున్నది ప్రతీకార పాలన. ప్రతీకారంతో రగిలిపోతూ ఎన్నికల్లో వత్తాసు పలకని వారి మీద ప్రతీకారం తీర్చుకునే దిక్కుమాలిన పాలన.. ఇది కాంగ్రెస్ పాలన. ఈ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. రాష్ట్రంలో ఎక్కడా లేని ఫ్యాక్షన్ సంస్కృతిని మంత్రి జూపల్లి కొల్లాపూర్‌లో తీసుకొచ్చారు. జనవరిలో మల్లేష్ యాదవ్, ఇప్పుడు శ్రీధర్ రెడ్డి హత్యకు కారణమయ్యారు జూపల్లి. ఒకటే నియోజకవర్గంలో నాలుగు నెలల వ్యవధిలో రెండు హత్యలు జరిగాయంటే మంత్రి ప్రమేయం, ప్రోద్బలం లేకుండా ఆయన అనుచరులు ఇంత దారుణాలకు తెగబడరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మంత్రి జూపల్లిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

స్థానికంగా ఉండే పోలీసు వ్యవస్థ మీద మాకు నమ్మకం లేదు. వరుస హత్యలపై ప్రత్యేక దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలి. లేదంటే జ్యుడిషియల్ విచారణకు ఆదేశించాలి. ఈ హత్యల్లో ప్రభుత్వ పాత్ర, మంత్రి పాత్ర లేకపోతే నిష్పక్షపాతంగా విచారణ జరిగేందుకు సహకరించాలి. కొల్లాపూర్ ప్రాంతంలో హింసాయుతమైన సంస్కృతి కనబడుతుంది.. గ్రామీణ ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతున్నారు.. చెలరేగిపోతున్నారు.. అయినా పోలీసులు ప్రేక్షపాత్ర వహిస్తున్నారు. అవసరమైతే పికెట్లు, క్యాంపులు ఏర్పాటు చేయాలని డీజీపీని మా నాయకులు కలిశారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

శ్రీధర్ రెడ్డి హత్యకు గురైనట్టు ఉదయం 5.30కు పోలీసులకు ఫోన్ చేస్తే గంటన్నర తర్వాత వచ్చి ప్రేక్షకపాత్ర పోషించారు. ఈ కేసులో ముందుగా ఎస్ఐని సస్పెండ్ చేయాలి. మా కార్యకర్తలు కూడా రగిలిపోతున్నారు. ఇదే దాడుల సంస్కృతి కొనసాగితే మేం కూడా నియంత్రించలేం. ఈ సంస్కృతి రాష్ట్రానికి మంచిది కాదు. ఇలాగే హత్య రాజకీయాలు కొనసాగితే మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టిడికి కూడా వెనుకాడం. శ్రీధర్ రెడ్డి తండ్రిని సముదాయించలేకపోతున్నాం. శ్రీధర్ రెడ్డి హత్య వెనుకాల జూపల్లి కృష్ణారావు ఉన్నాడని కేసు పెడితే, మంత్రి పేరు ఉపసంహరించుకోవాలని పోలీసులు ఒత్తిడి తెస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

హత్యలు, దాడులు, కేసులు, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే బెదిరింపులు, బైండోవర్లు ఇదేనా నీ చిల్లర రాజకీయం అని కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సంస్కృతి కొనసాగితే తెలంగాణకు మంచిదికాదు. ఈ హత్య రాజకీయాలకు తెర దించాలి. శ్రీధర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

జూన్ 5 తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్

-లోక్‌సభ ఫలితాల తర్వాత బీఆర్ఎస్ నేతలను ఆ పార్టీ కార్యకర్తలే వెంటపడి కొడతారు

-మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);లోక్‌సభ ఫలితాల తర్వాత బీఆర్ఎస్ నేతలను ఆ పార్టీ కార్యకర్తలే వెంటపడి కొడతారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి గత సర్కార్ అప్పుల ఖజానా మాత్రమే ఇచ్చిందని అన్నారు. అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాలని గత ప్రభుత్వాన్ని కోరామని, ఆడిటోరియానికి కాళోజీ పేరు పెట్టాలని కూడా చెప్పామని వెల్లడించారు.

హైదరాబాద్లో మీడియా సమావేశంలో పాల్గొన్న కోమటిరెడ్డి బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేశారు.ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు 14 అంతస్థులు మించరాదని నిబంధనలు చెబుతున్నాయని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

ఎల్బీనగర్ ఆస్పత్రి స్థలానికి ఎన్ఓసీ లేకుండా నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. అవినీతి చేయకుండానే ఎమ్మెల్సీ కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్లు అధికారులు దాఖలు చేశారా అని ప్రశ్నించారు.రాష్ట్ర సంపద అంతా దోచుకున్నది చాలక కేసీఆర్ కుటుంబం దిల్లీకి వెళ్లిందని విమర్శించారు.

జూన్ 5 తర్వాత బీఆర్ఎస్ దుకాణం మొత్తం మూతపడుతుందని జోస్యం చెప్పారు. లోక్‌సభ ఫలితాల తర్వాత ఆ పార్టీ నేతలను కార్యకర్తలే వెంటపడి కొడతారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ అనుమతులు లేకుండానే జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు నిర్మించారని ఆక్షేపించారు.

కేసీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పుల ఖజానా మాత్రమే ఇచ్చారని మండిపడ్డారు."అందెశ్రీ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాలని గత ప్రభుత్వాన్ని కోరాం. ప్రాధాన్యతా క్రమంలో ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ పోతున్నాం.

రాష్ట్ర సంపద అంతా దోచుకున్నది చాలక కేసీఆర్ కుటుంబం దిల్లీకి వెళ్లింది. లోక్‌సభ ఫలితాల తర్వాత బీఆర్ఎస్ నేతలను ఆ పార్టీ కార్యకర్తలే వెంటపడి కొడతారు. మాకు లోక్సభ ఎన్నికల్లో 9 నుంచి 12 సీట్లు వస్తాయి. బీఆర్ఎస్కి రెండు, మూడు చోట్ల డిపాజిట్ వస్తే ఎక్కువ

దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమని చెప్పలేదు :

గత ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలు తప్ప అభివృద్ధి పెరగలేదని మంత్రి ఆరోపించారు. ఐఏఎస్లను అందరినీ పక్కన పెట్టి కేవలం నలుగురినే కేటీఆర్ ప్రోత్సహించారని విమర్శించారు. ఉద్యమకారుడు కేకే మహేందర్ రెడ్డిని బీఆర్ఎస్ నుంచి కేటీఆరే వెళ్లగొట్టారని విమర్శించారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమని ఎక్కడా చెప్పలేదని, పేదలకు సన్న బియ్యం ఇవ్వాలన్న ఉద్దేశంతోనే బోనస్ ఇస్తున్నామని స్పష్టం చేశారు. వచ్చే నెల 6 నుంచి 8వ తేదీ వరకు శ్రీధర్ బాబుతో కలిసి విదేశాలకు వెళ్లి వివిధ కంపెనీలతో భేటి కానున్నట్టు పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి భయపడి కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ శాసనసభా పక్ష నేత బాధ్యత మాజీ మంత్రి కేటీఆర్కి ఇస్తే మాజీ మంత్రి హరీశ్ రావు కొత్త దుకాణం పెట్టే ఆలోచనలో ఉన్నారని వ్యాఖ్యానించారు.నల్గొండ జిల్లాకు ఎన్ఎల్బీసీ సొరంగం మంజూరు చేయిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిపివేసిందని మంత్రి కోమటి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో హోంమంత్రికే సీఎం క్యాంపు కార్యాలయంలోనికి అనుమతి లేదని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వివరించారు. వేసవిలో వడగళ్ల వానకు పంట నష్టం జరిగితే రైతులకు రూ.1500 కోట్లు పరిహారం చెల్లించామని అన్నారు.

మంత్రి కోమటిరెడ్డి కి ఉప్పల్ శ్రీనివాస గుప్తా బర్త్ డే విషెస్...

హైదరాబాద్, మే 23 :రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేడు నిరాడంబరంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఆయనకు పలువురు బర్త్ డే విషెస్ తెలిపారు.. దీనిలో భాగంగా టిపిసిపి ప్రచార కమిటీ సహ సమన్వయకర్త ఉప్పల్ శ్రీనివాస గుప్తా మినిస్టర్ క్వార్టర్స్ లోని మంత్రి గృహంలో కోమటిరెడ్డిని కలిశారు.. ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకున్నట్లు అడ్డంగా దొరికిపోయిన హేమ

బెంగళూరు మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); బెంగళూరు రేవ్ పార్టీ కేసు రోజురోజుకు కొత్త మలుపులు తిరుగుతుంది. ఇప్పటికే ఈ రేవ్ పార్టీలో టాలీవుడ్ సినీ నటి హేమతో పాటు పలువురు సినీ ప్రముఖులు ఉన్నట్లు బెంగళూరు పోలీసులు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పోలీసులు ప్రకటించిన కాసేపటికే హేమ తనకు ఆ పార్టీకి ఎటువంటి సంబంధం లేదంటూ వీడియో విడుదల చేసింది. అయితే ఈ వీడియో విడుదల చేయడం వలన బెంగళూరు పోలీసులకు ఆధారం దొరికినట్లయింది. రేవ్ పార్టీలో ఉన్న వీడియో.. హేమ విడుదల చేసిన వీడియో ఒకేలా ఉండడంతో పోలీసులు హేమని అదుపులోకి తీసుకున్నారు.తాజాగా పోలీసుల విచారణలో భాగంగా హేమకి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించగా.. రేవ్ పార్టీలో హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు అడ్డంగా దొరికిపోయింది. డ్రగ్స్ టెస్ట్‌లో హేమకి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. హేమతో పాటు డ్రగ్స్ టెస్ట్‌లో మొత్తం 86 మందికి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు ప్రకటించారు. హేమను బాధితురాలుగా పరిగణించే అవకాశముంది. హేమను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చే అవకాశముందని సమాచారం. ఇక ఈ సంఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రధాని ర్యాలీలో భద్రతా వైఫల్యం .. చర్యలు తీసుకోవాలని డిజిపికి లేఖ

అమరావతి, మే 23 : ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల మొదటివారంలో విజయవాడలో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో భద్రతా వైఫల్యం చోటు చేసుకుంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు సీరియస్‌గా స్పందించింది. బాధ్యులుపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి ఘాటైన లేఖ పంపింది కేంద్రం. ప్రధాని నరేంద్ర మోదీ ర్యాలీకి 45 నిమిషాల ముందు ర్యాలీ ప్రారంభం, చివరలో డ్రోన్స్ ఎగురవేశారు.

పీఎం భద్రతను పర్యవేక్షించే ఎస్పీజీ ముందుగానే ప్రధాని రోడ్ షో ప్రాంతం నో ఫ్లై జోన్‌గా ప్రకటించింది. అయినప్పటికీ రాష్ట్ర పోలీసులు వినిపించుకోలేదు. ప్రధాని రోడ్ షోకు 45 నిమిషాల ముందు డ్రోన్‌లను గుర్తించిన ఎస్పీజీ.. ఒక డ్రోన్‌ను డిస్‌ఫ్యూజ్ చేసేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర పోలీసులకు చెప్పినా వారు పెద్దగా పట్టించుకోలేదు. డ్రోన్స్‌ను ఎగురవేశారు. ఇది భద్రతా వైఫల్యమేనని కేంద్ర హోంశాఖ ఇప్పుడు తేల్చింది.

నేటి కందం- నేటికీ అందం

పట్టగరాని ముదంబున
మొట్టమొదటి రైల్ ప్రయాణమును జరుపుటచే
దిట్టమ్మగు కీర్తి నిలచె
గట్టిగ నీ దినము నమెరికా చరితములోన్

(24-5-1830 అమెరికాలో మొట్టమొదటి రైల్ నడిచిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

వాతావరణ మార్పుల పట్ల భారతీయుల తీవ్ర ఆందోళనలు

("క్లైమెట్ ఛేంజ్ ఇన్ ఇండియన్ మైండ్ - 2023" విడుదల చేసిన తాజా నివేదిక ఆధారంగా)

భారతదేశవ్యాప్తంగా ఒక స్వచ్ఛంద సంస్థ "భారతీయుల మదిలో వాతావరణ మార్పులు(క్లైమేట్ ఛేంజ్ ఇన్ ఇండియన్ మైండ్)-2023" పేరున నిర్వహించిన తాజా సర్వేలో 91 శాతానికి పైగా భారతీయులు భూతాప (గ్లోబల్ వార్మింగ్) సంక్షోభం పట్ల ఆందోళనతో ఉన్నారని, 59 శాతం అతిగా భయపడుతున్నారని స్పష్టం అయ్యింది. 2011లో 61 శాతం, 2022లో 81 శాతం భారతీయులు భూతాప ప్రతికూల ప్రభావం పట్ల భయాన్ని వ్యక్తం చేయడం గమనించారు. దేశవ్యాప్తంగా సెప్టెంబర్ నుంచి నవంబర్ 2023 మధ్య "యేల్ ప్రోగ్రామ్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ కమ్యూనికేషన్" స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన సర్వేలో పాల్గొన్న 18 ఏండ్లు దాటిన వివిధ వయస్సులు/భాషలు/రాష్ట్రాలకు చెందిన 2,178 మంది భారతీయుల్లో 10 శాతం మందికి భూతాపం పట్ల పూర్తి అవగాహన ఉందని, 54 శాతం మంది దాని గూర్చి విన్నామని, 32 శాతం మంది దాని పట్ల అవగాహన లేదని తేల్చారు. మానవ విచక్షణారహిత ప్రమేయమే భూతాపానికి కారణం అవుతున్నట్లు 52 శాతం భారతీయులు తేల్చారు.

భూతాపం అనగా ఏమి ?

గాలిలో కార్బన్ డైఆక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్, హైడ్రోఫ్లోరోకార్బన్స్, సల్ఫర్/నైట్రోజన్ ఫ్లోరైడ్స్ లాంటి ప్రమాదకర వాయువుల పరిమాణం గాలిలో అతిగా పెరిగితే ఈ వాయువులు సూర్యకిరణాలను శోషణం చేసుకొని తిరిగి అంతరిక్షంలోకి ప్రతిబింబించని కారణంగా భూ ఉపరితల గాలి వేడెక్కి వాతావరణ ఉష్ణోగ్రతలు సాధారణం కన్న అధికంగా పెరుగుతూ జీవకోటి మనుగడను ప్రశ్నార్థకం చేయడాన్ని "భూతాపం లేదా గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ లేదా గ్లోబల్ వార్మింగ్" అంటారు. శిలాజ ఇంధనాలను వినియోగించడంతో గాలిలో కార్బన్‌డైఆక్సైడ్ శాతం పెరిగి భూతాపానికి ఆజ్యం పోస్తుంది. గాలిలోని కార్బన్‌డైఆక్సైడ్ శాతం తగ్గించడానికి వృక్ష సంపదను పెంచడం ఏకైక ఉత్తమ మార్గమని తెలుసుకోవాలి. గాలిలోని కార్బన్‌డైఆక్సైడ్‌ను ఆకులు గ్రహించి పిండి పదార్థాలను తయారు చేస్తాయని, హరిత క్షేత్రాల కారణంగా గ్రీన్ హౌజ్ వాయువుల గాఢతలు తగ్గి వాతావరణ ఉష్ణోగ్రతలు నియంత్రణలో ఉంటాయని గమనించాలి.

2070 నాటికి జీరో ఉద్గార భారతం సాధ్యమా !

ప్రతికూల వాతావరణ మార్పుల పుణ్యాన భారతం ఇప్పటికే తీవ్ర వడగాలులు, అకాల వర్ష వడగళ్లు, వరదలు, రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదు, పంట దిగుబడులు తగ్గడం, కాదు జంతువుల నష్టాలు, నీటి కొరత, చేపలపై దుష్ప్రభావం, విద్యాలయాలపై ప్రతికూల ప్రభావం, వడదెబ్బ మరణాలు లాంటి విపత్తుల విపత్కర పరిస్థితులను అనుభవిస్తున్నదని నివేదిక తెలిపింది. భారతీయ సమాజం వాతావరణ మార్పుల పట్ల మరింత అవగాహన కలిగి ఉండాలని సంస్థ తేల్చడం గమనించాల్సిన అంశమే. భారత ఎంచుకున్న 2070 వరకు "జీరో ఉద్గారాల" దేశంగా మారే దిశలో నేటి నుంచే పటిష్ట అడుగులు పడాలని సూచిస్తున్నారు. శిలాజ ఇంధన వినియోగం నుంచి తరగని పునరుత్పాదక సౌర/పవన శక్తి వనరులకు మారాల్సిన సమయం ఆసన్నమైందని 61 శాతం భారతీయులు అభిప్రాయపడడమే కాకుండా దీనివల్ల నిరుద్యోగం కూడా పెరుగుతుందని తెలిపారు. దాదాపు 33 శాతం ఇండియన్లు అత్యవసర సమయంలో ఆదుకోవడానికి బంధువులు లేదా స్నేహితులు అందుబాటులో లేరని తెలపడం విశేషంగా గమనించాలి.

వాతావరణ మార్పులకు ప్రజా స్పందనలు:

ఈ అధ్యయనంతో వాతావరణ మార్పులు/ప్రతికూల ప్రభావాల పట్ల ప్రజల అవగాహన, ప్రజల నమ్మకాలు/విశ్వాసాలు/ప్రవర్తనలు, పాలసీ రచనలకు ఊతం ఇవ్వడం, ప్రజల దృష్టిని ఆకర్షించడం, వాతావరణ మార్పుల పట్ల మరింత చైతన్యం కల్పించడం జరుగుతుందని సంస్థ భావిస్తున్నది. అధిక భారతీయులు ప్రతికూల వాతావరణ మార్పుల పట్ల ఆందోళనలు చెందుతున్నారని స్పష్టం అవుతున్నది. పంటలకు తెగుళ్లు(87 శాతం), వృక్షజంతు జాతులు అంతరించడం(86 శాతం), తీవ్ర వడగాలులు(85 శాతం ప్రజలు), నీటి ఒత్తిడి కరువుకాటకాలు(85 శాతం), తీవ్ర గాలి కాలుష్యం(85 శాతం), ఆహార అభద్రత(83 శాతం) తీవ్రమైన తుఫానులు(76 శాతం), తీవ్ర వరదల(71 శాతం ప్రజలు) పట్ల అధిక శాతం భారతీయులు అవగాహన కలిగి ఉన్నట్లు తేలుతున్నది. వాతావరణ మార్పుల పట్ల తమకు ముందస్తు హెచ్చరికలు అందుతున్నట్లు 64 శాతం భారతీయులు అంటున్నారు. వాతావరణ ప్రతికూల విపత్తుల సమయాల్లో తమను ఆదుకోవడానికి బంధువులు, స్నేహితులు, పౌర సమాజం, స్థానిక ప్రభుత్వ సంస్థలు సహకరిస్తున్నట్లు అధిక శాతం ప్రజలు తెలిపారు.

భూగోళ నివాసయోగ్యతను కాపాడలేమా !

వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా తాము కూడా సహకరిస్తున్నామని, సహరిస్తామని అధిక శాతం ప్రజలు అభిప్రాయపడడం హర్షదాయకం. వాతావరణ మార్పుల దెబ్బకు తాము ఇతర సురక్షిత ప్రాంతాలకు వలసలు వెళ్తామని కూడా చెప్పడం సోచనీయం. భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వాలు, పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలు తమ తమ స్థాయిలో పని చేయడానికి కంకణ బద్ధులు కావాలి. విషయ పరిజ్ఞానం తెలియడం మాత్రమే కాదు దానిని కట్టడి చేయడానికి ఆచరణ మార్గాలు పాటించడం కూడా ప్రధానమని గమనించాలి. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, నీటి కొరత, కరువుకాటకాలు, ఆహార అభద్రత, జీవవైవిధ్యానికి విఘాతం, జీవజాతులు అంతరించడం లాంటి ప్రమాదకర పరిణామాలు వాతావరణ ప్రతికూల మార్పులతో ముడిపడి ఉన్నాయని తెలుసుకుందాం.

మనకు సాధ్యమైనంతగా చేయూతను ఇద్దాం, భూగోళ నివాసయోగ్యతను కాపాడుదాం. మనం కూర్చున్న భూగోళ కొమ్మకు మనమే నరుక్కోకుండా, ఆరోగ్యకర సురక్షిత వాతావరణ దీపం ఉండగానే భూగృహాన్ని సర్దుకుందాం. బిందువు బిందువు కలిస్తేనే సాగరం అవుతుందని, నువ్వు నేను మనం చేతులు కలిపితేనే అసాధ్యాలు సుసాధ్య అవుతాయని తెలుసుకుందాం, భూగ్రహ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి మానవ హారం పడదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

మున్సిపల్ కమిషనర్ సస్పెండ్

నిర్మల్/హైదరాబాద్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) : 2022 లో నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికుల ఉద్యోగాల భర్తీలో జరిగిన అవకతవకలపై అప్పటి నిర్మల్ మున్సిపల్ కమిషనర్ సస్పెండ్ అయ్యారు.

అప్పట్లో నిర్మల్ మున్సిపల్ లో జరిగిన ఉద్యోగాల భర్తీ అవకతవకల ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. రోస్టర్ వద్ధతులలో నియా మకాలు చేయవలసిన 44 పారిశుద్ధ్య కార్మికులు, ఇతర ఉద్యోగాల భర్తీలలో 43 పోస్టులను అక్రమ మార్గాలలో అప్పటి స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై చేపట్టారని ఆధారాలతో సహా కొంతమంది బాధితులు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అర్హులైన వారిని కాకుండా అనర్హులైన వారికి ఉద్యోగాలు కట్టబెట్టారన్నా ఆరోపణలపై పలు ప్రముఖ ఆయా భాషాల పత్రికలు, టీవీ ఛానల్ లలో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. 15 రోజుల క్రితం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అప్పటి నిర్మల్ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్లకు జైలు శిక్ష వేస్తూ తీర్పునివ్వడం కూడా జరిగింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ ఉన్నత స్థాయి అధికారులు బుధవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం అప్పటి నిర్మల్ మున్సిపల్ కమిషనర్ రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ గా పని చేస్తున్నారు.

ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

-అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ప్రదాన కార్యదర్శి మేరుగు బాబు యాదవ్

హన్మకొండ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఈనెల 27న జరగబోయే నల్లగొండ, వరంగల్,ఖమ్మం పట్టబద్దుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో ఉన్న ప్రశ్నించే గొంతుక బీసీల ఏకైక ఆశా కిరణం తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బీసీల సంక్షేమానికి చేయూత నివ్వాల్సిందిగా యాదవ మరియు అన్ని బీసీ వర్గాల పట్టభద్రులకు అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ప్రదాన కార్యదర్శి,బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మేరుగు బాబు యాదవ్విజ్ఞప్తి చేశారు. పెద్దల సభలో కూడా అవకాశాలన్నీ అగ్రకులాలకే కట్టబెట్టడం ఆపేసిన నాడు మాత్రమే తెలంగాణలో బీసీ వర్గాలకు సంపూర్ణ సంక్షేమం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకు దోహదపడే ఈ ఎన్నికను సద్వినియోగం చేసుకొని బీసీల ఆశాజ్యోతి అయిన తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ముకులిత హస్తాలతో మేరుగు బాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు

ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్ర చేస్తున్నాయి

-ప్రతిపక్షాలు సలహాలు సూచనలు ఇవ్వండి స్వీకరిస్తాం
- విరుచుకుపడ్డ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి

హైదరాబాద్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రెండు రోజులుగా ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్ర చేస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలు సన్నాలు, దొడ్డు ఓట్లు ఎంత రైతులు పండిస్తారో అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. సన్నలు ఈ ఏడాది 14 లక్షల ఎకరాలు, 32 లక్షల దొడ్డు ఒడ్లు పండిస్తున్నారు. రైతులను ఆదుకునే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేసారు. సన్నలకు, దొడ్డు వడ్లకు కేంద్రం ఓకే ధర ఇస్తుంది. సన్నలకు ఎక్కువ డిమాండ్ ఉంది కాబట్టి మిల్లర్లు అదనపు ధర తో కొనుగోలు చేస్తున్నారు. కేసీఆర్ కూడా జనగామ ఎన్నికల ప్రచారంలో సన్నలకు 150 బోనస్ ఇస్తాం అని అన్నారు. బాయిల్డ్ రైస్ మాత్రమే కేంద్రం తీసుకుంటున్నది.. దొడ్డు వడ్లు మాత్రమే బయిల్డ్ రైస్ వస్తుంది. 24 లక్షల మెట్రిక్ టన్నులు ఏడాదికి రేషన్ బియ్యం ప్రజలకు అందిస్తున్నాం. ఆ రేషన్ బియ్యం మిల్లర్ల వద్ద రీసైక్లింగ్ అవుతుంది. ఖఆూ ద్వారా సన్నలు ఇవ్వాలి అంటే ఇక్కడ సన్నల పంట అవసరం. గత ప్రభుత్వంలో మిలర్లతో కుమ్మక్కై వేల కోట్లు దోచుకోలేదా..? అని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షాలు సలహాలు సూచనలు ఇవ్వండి స్వీకరిస్తాం. కేసీఆర్ మొదట సన్నకు వేయమన్నారు.. తర్వాత వరి వేస్తే ఉరే అన్నారు.. కేంద్రం మెలిక పెట్టింది అని తప్పించుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయన తప్పులు చేశారు, కాబట్టి మిగిలిన వారు అలానే చ శ్రా ం ర్ అనుకుంటున్నాడన్నారు. రాష్ట్రంలో సన్నాలు పండించే అవకాశాలు ఉన్న ఇతర రాష్ట్రాల నుంచి సన్నలు దిగుమతి చేసుకుంటున్నాం. దొడ్డు వడ్లు పండించే రైతులను ఆదుకునే భాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంది. ప్రభుత్వం తప్పక ఆదుకునే ఆలోచన చేస్తుంది. రైతులను ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇవ్వాళ రైతులకు మూడు రోజులలోనే ప్రభుత్వం సేకరించిన ధాన్యం డబ్బులు వస్తున్నాయి. తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుంది. గతంలో ఐదు నుంచి పది కిలోల తరుగు తీశారు. రైతులకి కాంగ్రెస్ పాలనలో లబ్ధి జరుగుతుంది. తడిసిన ధాన్యం కూడా తరుగు లేకుండా కొనుగోలు చేస్తున్నామన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన ఆరోగ్య సేవలు.. రోగులు ఇబ్బందులు

అమరావతి మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య సేవలను నిలిపివేశారు. ఆరోగ్యశ్రీ సేవల ద్వారా రావాల్సిన దాదాపు 15వందల కోట్ల రూపాయల బకాయి లున్నాయని వాటిని చెల్లించాలని ఆసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వానికి ఇదివరకే నోటీసులు అందజేశారు. ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా తమ సేవలను నిలిపివేయడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం రూ. 500 కోట్లను చెల్లిస్తామని చెప్పి రూ. 203 కోట్లు విడుదల చేసినా ఇంతవరకు తమ అకౌంట్లలో జమ కాలేదని అసోసియేషన్ ప్రతినిధులు వై రమేష్, ప్రధాన కార్యదర్శి సి.అవినాష్ ఆరోపించారు. గతేడాది ఆగస్టు నుంచి బకాయిపడిన రూ. 1,500 కోట్ల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆస్పత్రుల్లో ఉన్న వారికి మాత్రం వైద్య సేవలు కొనసాగిస్తామన్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో కూడా ఆరోగ్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

ఏఎస్ఆర్ వృక్షం ఇన్ ప్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో శ్రీ బాల ఉగ్ర నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

- హాజరైన పలువురు ప్రముఖులు
- పలువురిని సన్మానించిన అధినేత

ఖమ్మం, మే 23 :(నేటినిజం ప్రతినిధి): ఏఎస్ఆర్ వృక్షం ఇన్ ప్రా డెవలపర్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కోదాడ మండలం యర్రవరం గ్రామంలో శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నందర్భంగా ఏఎస్ఆర్ వృక్షంస్ప్రా డెవలపర్స్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో పలువురిని సన్మానించి, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొదటగా కళాకారులచే నిప్పురవ్వలు అనే నాటికను ప్రదర్శించారు, ఈ నాటికలో హీరో ప్రతాప్ పాత్ర పోషించిన ఏఎస్ఆర్ వృక్షం ఇన్ ప్రా డెవలపర్స్ అధినేత ఆవుల సైదేశ్వర రావు. ఈ నాటికను చూడడానికి తండోపతండాలుగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కేరింతలతో, ఆనందంతో ప్రాంగణమంతా మారుమోగి దద్దరిల్లిపోయింది.

ఈ నందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల నందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, ఉంటాయని అన్నారు. ఎర్రవరం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి ఆశీస్సులతో ఎర్రవరం గ్రామంలో శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి రెసిడెన్సి నెలకొల్పామని స్వామివారి ఆశీస్సులతో ఎర్రవరం గ్రామంలో కాక తొగర్రాయి గ్రామంలో నెలకొల్పామని స్వామివారి ఆశీస్సులతో వ్యాపార అభివృద్ధి ఘనంగా పెరిగిందని వచ్చే ఆర్థిక సంవత్సరం కల్లా ఎర్రవరం గ్రామంలో నివాసాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... ఏఎస్ఆర్ వృక్షం ఇన్ ప్రా డెవలపర్స్ ఆవుల సైదేశ్వరరావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వెంచర్లు డెవలప్ చేస్తున్నారని కన్నమర్ల ఆధార అభిమానాలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు భాస్కర్, ఖమ్మం నగర కార్పొరేటర్ దొడ్డ నగేష్, బ్రహ్మం, సంపేట రవి, హరినాథ్ బాబు, వర ప్రసాద్, రామబ్రహ్మం, టి.శ్రీనివాస్, డి.ఉపేందర్, అంజి, రాంబాబు, దోకుపర్తి నాగేంద్ర ప్రసాద్, సాగర్ రెడ్డి, వంశీ, సైదులు, రమేష్, రామిశెట్టి హరీష్, నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మేమే గెలుస్తున్నాం : అమిత్ షావిజయ గర్జన

కోల్ కతా మే 22 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : బిజెపి నేతృత్వంలోని ఎన్ డిఏ ఇప్పటికే 310 మార్కును ఐదు విడతల పోలింగ్ లో దాటేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. కాంతి లోక్ సభ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లడుతూ "ఎన్డిఏ పొజిషన్ ఏమిటో మీకు తెలుసుకోవాలనుందా? 310 పార్ అయింది" అని ఆయన చెప్పుకొచ్చారు .రాహుల్ గాంధీని విమర్శిస్తూ పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి ఆయన మనం భయపడేలా మాట్లాడుతున్నారు. పాకిస్థాన్ వద్ద అణు బాంబులున్నాయి జాగ్రత్త అంటూ బూచీ చూపుతున్నారు. మేము అణు బాంబులకు భయపడబోమని రాహుల్ కు చెబుతున్నాను. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్ అంతర్భాగం అన్న విషయాన్ని ఏ శక్తి ఆపలేదు" అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓడిపోతానేమో అన్నభయంతో రాష్ట్ర పోలీసు బలగాలని దుర్వినియోగం చేస్తోందని అమిత్ షా ఆరోపించారు. తృణమూల్ కాంగ్రెస్ అక్రమ చొరబాట్లను దేశంలోకి ప్రోత్సాహిస్తూ మరోవైపు పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం జాతీయ భద్రతన పణంగా పెట్టొద్దని అమిత్ షా , మమతా బెనర్జీని కోరారు.

మతి భ్రమించి మాట్లాడుతున్న బీజేపీ నేతలు

-టిపీసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్

హైదరాబాద్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్): ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న సమయంలో బీజేపీ నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారని టిపీసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. గాంధీ భవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీకి పూరీ జగన్నాథ్ భక్తుడు అని మాట్లాడటం తెలంగాణ కాంగ్రెస్ ఖండిస్తుందని తెలిపారు. ఈ వ్యాఖ్యలతో పూరీ జగన్నాథ్ భక్తులు ఆగ్రహంతో ఉన్నారు. అనంతరం ఆయన క్షమాపణలు చెప్పి మూడు రోజులు ఉపవాస దీక్ష చేస్తాం అని చెప్పడం తప్పుదోవ పట్టించేందుకే.. పూరీ జగన్నాథ్ భక్తుల ఆగ్రహానికి బీజేపీ గురికాక తప్పదని అభిప్రాయపడ్డారు. భవిష్యత్ లో కృష్ణుడిలా, రాముడి లా మోడీ భగవత్ స్వరూపం అని చెప్పిన ఆశ్చర్యం పడాల్సిన అవసరం లేదని ఆయన ఎద్దేవా చేశారు. మూడవ సారి బీజేపీ అధికారంలోకి వస్తే.. దేశ వ్యాప్తంగా మోడీ పేరిట ఆలయాలను నిర్మించి.. దర్శనాలకు వెళ్లాలని చెప్పే ప్రయత్నాలు కూడా చేస్తారు. మహాత్మా గాంధీ ని చంపిన గాడ్సే దేశభక్తుడు అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఐదు విడుదల ఎన్నికల పోలింగ్ లో బీజేపీ కి అనుకూలంగా ఫలితాలు వచ్చే అవకాశం లేకపోవడంతో ఏది పడితే అది మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల పోలింగ్ లో కూడా మోడీ కి కనువిప్పు కలిగేలా ఉంటాయన్నారు.

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి అరెస్టు

అమరావతి/హైదరాబాద్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఏపీలో ఈవీఎం విధ్వంసం కేసులో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణ రెడ్డిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణలోని సంగారెడ్డి సమీపంలో ఎమ్మెల్యే పిన్నెల్లిని అరెస్టు చేసినట్లు సమాచారం అందుతోంది. ఇస్నాపూర్ సమీపంలోని ఓ కంపెనీ గెస్ట్‌హౌస్‌లో అరెస్టు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం పిన్నెల్లి సోదరులు ఏపీ పోలీసుల అదుపులో ఉన్నారు. ఇస్నాపూర్ లోకేషన్ గురించి పటాన్‌చెరు పోలీసులను అడిగిన ఏపీ పోలీసులు ఇస్నాపూర్ వరకు తెలంగాణ పోలీసుల సహకారం తీసుకొని పిన్నెల్లిని అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి కోసం ఉదయం నుంచి గాలించిన పోలీసులు పోలీసులు ఆయనను ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. పోలీసుల గాలింపు విషయం తెలుసుకున్న పిన్నెల్లి వారి కళ్లుగప్పి పరారయ్యేందుకు విఫల యత్నం చేశారు. మా చర్ల ఘటనపై ఆగ్రహంగా ఉన్న ఈసీ, పిన్నెల్లిని తక్షణమే అరెస్టు చేయాలని ఇప్పటికే ఆదేశించింది. ఈసీ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ఏపీ పోలీసులు హైదరబాద్ లో పిన్నెల్లి సోదరులను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే ఈవీఎం ధ్వంసం కేసులో పిన్నెల్లిపై పది సెక్షన్లతో కేసులు నమోదు చేసినట్లు, ఏపీ సీఈఓ ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. మొత్తం 3 చట్టాల పరిధిలో 10 సెక్షన్లతో పిన్నెల్లిపై కేసులు పెట్టినట్లు పేర్కొన్నారు. ఐపీసీ, ఆర్పీ, పీడీపీపీ చట్టాల పరిధిలో పది సెక్షన్లు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఐపీసీ కింద 143, 147, 448, 427, 353, 452, 120బి సెక్షన్ల కింద కేసులు చేమన్నారు. ఇక పిన్నెల్లిపై పీడీ పీపీ చట్టం కింద మరో కేసు నమోదు నమోదు చేశారు. ఆర్పీ చట్టం 131, 135 సెక్షన్లతో కేసులు నమోదు చేశారు. ఈవీఎం ధ్వంసం ఘటన వెలుగులోకి రావడంతో ఈనెల 20న పిన్నెల్లిపై కేసు నమోదు చేసిన పోలీసులు నేడు ఆయనను అరెస్ట్ చేశారు.

తెలంగాణ పోలీసుల సహకారంతో అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు:

ఈవీఏం ధ్వంసం కేసు వెలుగులోకి రాగానే పిన్నెల్లి సోదరులు హైదరాబాద్ పారిపోయినట్లు వార్తలు వచ్చాయి. ఈమేరకు వారిని అరెస్ట్ చేయడనికి ఏపీ పోలీసులు తెలంగాణ పోలీసుల సహకారం తీసుకున్నారు. ఆయనను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు హైదరాబాద్‌కు చేరుకున్నాయి. పల్నాడు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఈ బృందాలను ఏర్పాటు చేశారు. ఏపీ పోలీసులు, తెలంగాణ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ గాలింపు చర్యల్లో పాల్గొన్నారు. పిన్నెల్లి తెలంగాణలోని సంగారెడ్డి వైపు వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. సంగారెడ్డి జిల్లా కంది వద్ద పిన్నెల్లి కారును స్వాధీనం చేసుకున్నారు. పిన్నెల్లి కాన్వాయ్‌ను పల్నాడు పోలీసులు వెంబడించారు. పోలీసుల కళ్లుగప్పి పిన్నెల్లి మరో కారులో పరారయ్యారు. ఎట్టకేలకు ఇస్నాపూర్ సమీపంలోని ఓ కంపెనీ గెస్ట్‌హౌస్‌లో పిన్నెల్లి రామకృష్ణ రెడ్డిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

అక్రమ మైనింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

-మానేరూ నది ఇసుక రవాణాకు ఎలాంటి అనుమతులు లేవు..
-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి, మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : జిల్లాలో అక్రమంగా ఇసుక, ఇతర గనుల మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు గట్టి నిఘా పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, ఇతర గనుల నుండి అక్రమంగా తరలించడం చట్ట ప్రకారం నేరమని, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, మైనింగ్, సీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ మైనింగ్ నివారణకు కృషి చేయాలని అన్నారు. మానేరు నది వద్ద ఇసుక మైనింగ్ కు జిల్లాలో ప్రస్తుతం ఎటువంటి అనుమతి లేదని, మానేరు నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మానేరు నది పరివాహకం వద్ద ఇసుక మైనింగ్ పట్ల ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని అప్పటి వరకు అక్కడి నుంచి ఇసుక తీసుకువెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. అక్రమ మైనింగ్, ఇసుక రవాణా చేసే వాహనాల యజమానులు, డ్రైవర్లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణా పట్ల ప్రజలు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెపారు.

మోడీ పాలన అవినీతిమయం .. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హైదరాబాద్, మే 23 :400 సీట్లు వస్తాయని మోడీ ధీమాతో ఉన్నారు కానీ.. ఆయనను గద్దె దించడానికి ఇండియా మొత్తం ఎదురు చూస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. బీజేపీ పాలన అవినీతిమయంగా సాగిందని ఆరోపించారు. ఏపీ ఎన్నికల్లో అక్రవ ాలకు బాధ్యులుగా ఈసీ ఉన్నతాధికా రులను మార్చింది కాన

రేవ్ పార్టీలోని 103 మందిలో 86 మందికి డ్రగ్ పాజిటివ్‌గా నిర్ధారణ

బెంగళూర్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కర్ణాటకలోని బెంగళూరు శివారు ప్రాంతంలో ఆదివారం రాత్రి జరిగిన ఓ రేవ్ పార్టీని అక్కడి పోలీసులు భగ్నం చేసిన సంగతి తెలిసిందే. ఆ పార్టీకి ఏవీ, బెంగళూరుకు చెందిన 100 మందికి పైగా ప్రముఖులు హాజరు కాగా, వారిలో సినీ రంగానికి చెందిన కొందరు నటులు, బుల్లితెర నటులు, మోడల్స్ ఉన్నట్లు పోలీసులు ఇదివరకే వెల్లడించారు. వీరితో పాటు 17 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, కొకైన్ లాంటి మత్తు పదార్థాలు, అలాగే మెర్సిడెస్ బెంజ్, ఆడీ, జాగ్వార్ సహా 15 ఖరీదైన కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పట్టుబడిన వారి రక్త నమూనాలు సేకరించి ఇటీవల వైద్య పరీక్షలకు పంపగా, 103 మందిలో 86 మందికి డ్రగ్ పాజిటివ్గా నిర్ధారణ అయినట్లు కర్ణాటక పోలీసులు నిర్ధారించారు.

పలువురు నటుల రక్త నమూనాల్లోనూ మాదక ద్రవ్యాల ఆనవాళ్లను గుర్తించిన పోలీసులు, వారిలో తెలుగు నటి సైతం ఉన్నట్లు స్పష్టం చేశారు. పాజిటివ్ వచ్చిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

ఆ నటి హేమేనా..

అయితే డ్రగ్స్ తీసుకున్నట్లుగా నిర్ధారణ అయిన వారిలో తెలుగు నటి ఉన్నారని వెల్లడించిన కర్ణాటక పోలీసులు, ఆమె పేరు మాత్రం బయటకు చెప్పలేదు. అయితే రేవ్ పార్టీ విషయం వెలుగులోకి రాగానే, అందులో తెలుగు నటి హేమ పాల్గొన్నారంటూ పలు వార్తా ఛానళు ప్రసారం చేశాయి. వాటిపై స్పందించిన హేమ ఆ వార్తలను ఖండించారు. తాను ఆ పార్టీకి వెళ్లలేదని, హైదరాబాద్లోనే ఓ రిసార్ట్లో చిల్ అవుతున్నానంటూ ఓ వీడియో రిలీజ్ చేశారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయొద్దంటూ మండిపడ్డారు.అయితే ఈ విషయంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసిన బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ బి.దయానంద్, రేవ్ పార్టీలో నటి హేమ పాల్గొన్నారని స్పష్టం చేశారు. తాను బెంగళూరు పార్టీకి వెళ్లలేదంటూ ఆమె రికార్డు చేసిన వీడియో

పిన్నెల్లి రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరం..

అమరావతి మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీలోని పోలింగ్ బూత్‌లో ఈవీఎంను బద్దలుకొట్టి విధ్వంసం సృష్టించిన వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారనుంది. ఈవీఎంను ధ్వంసం చేస్తున్న సాక్ష్యాధారాలు లభించడంతో ఈ వ్యవహారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. పక్కా ఆధారాలు లభించడంతో పోలీసులు మొదటి నిందితుడిగా వివిధ సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలు మోపారు. మూడు చట్టాల కింద పది తీవ్ర సెక్షన్లతో కేసు నమోదు చేసినట్లు రెంటచింతల పోలీసులు మెమో రూపంలో స్థానిక కోర్టుకు సమర్పించారు.పిన్నెల్లిపై నమోదు చేసిన సెక్షన్ల ప్రకారం గరిష్ఠంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా పడే అవకాశం ఉంది. రెండేళ్ల జైలు శిక్ష పడేలా పోలీసులు పలు సెక్షన్లు నమోదు చేశారు. ఎన్నికల్లో ఆరేళ్లపాటు అనర్హులు కావడానికి ఏదైనా కేసులో రెండేళ్లకు తగ్గకుండా శిక్షపడితే చాలని చట్ట నిబంధనలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాజకీయ భవిష్యత్తు సమాధికావడం ఖాయం అని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పిన్నెల్లిపై ఐపీసీ కింద నమోదు చేసిన సెక్షన్లు వాటికి పడే శిక్షలివే:

1.సెక్షన్ 143 – చట్టవిరుద్ధంగా గుమిగూడటం (అన్‌లాఫుల్ అసెంబ్లీ). ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా జైలు, జరిమానా

2.సెక్షన్ 147– అల్లర్లకు పాల్పడినందుకు. రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా జైలు, జరిమానా

3.సెక్షన్ 448 – ఇల్లు/కార్యాలయంలోకి అక్రమ చొరబాటు. ఏడాది వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా జైలు, జరిమానా

4.సెక్షన్ 427 – విలువైన వస్తువును ధ్వంసం చేయడం. రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా జైలు, జరిమానా

5.సెక్షన్ 353 – ప్రభుత్వ ఉద్యోగి విధులను అడ్డుకోవడం, భయపెట్టడం, దాడి, దౌర్జన్యానికి పాల్పడటం. రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా జైలు, జరిమానా

6.సెక్షన్ 452 – విధులకు అవరోధం కలిగించాలని, గాయపరచాలనే ఉద్దేశంతో దౌర్జన్యంగా ఇల్లు/ కార్యాలయంలోకి అక్రమ చొరబాటు. ఏడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా

7. సెక్షన్ 120బి – నేరపూర్వక కుట్రకు పాల్పడటం. ప్రధాన నిందితుడికి పడిన శిక్షతో సమానంగా నేర ఘటనలో భాగస్వాములైన వారికి అదే శిక్ష పడుతుంది.

ప్రజాప్రాతినిధ్య చట్టం

–సెక్షన్ 131 – పోలింగ్ బూత్‌ల వద్ద, లోపల చట్టవిరుద్ధంగా వ్యవహరించడం. మూడు నెలల వరకు జైలు శిక్ష, జరిమానా

–సెక్షన్ 135 – బ్యాలట్ పేపర్లు/ఈవీఎంలను పోలింగ్ బూత్‌ల నుంచి తొలగించడం, ధ్వంసం చేయడం. ఏడాది వరకు జైలు శిక్ష, జరిమానా

పీడీపీపీ చట్టం–1984 (ప్రజాఆస్తులను ధ్వంసం నుంచి కాపాడే చట్టం)

–సెక్షన్ 3 – ప్రజాఆస్తులను ధ్వంసం చేయడం. అయిదేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా.

దేశం తాలూకు సైన్య పరాక్రమం లో మాత్రమే కాక ఆ దేశం యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని ఒక శక్తి వనరుగా ఉపయోగించుకొనే సామర్థ్యం ఉంటుంది: రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్

న్యూఢిల్లీ, మే 23 :'ప్రాజెక్టు ఉద్భవ్' లో భాగంగా 'హిస్టారికల్ పేటర్న్ స్ ఆఫ్ ఇండియన్ స్ట్రటిజిక్ కల్చర్' అనే అంశం పై ఒక చర్చాసభ ను మరియు ప్రదర్శన ను 2024 మే 21 వ తేదీ నాడు న్యూ ఢిల్లీ లోని నేశనల్ మ్యూజియమ్ లో నిర్వహించడమైంది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ వ్యవహరించారు. ఇదే కార్యక్రమం లో 'ఇవల్యూశన్ ఆఫ్ ఇండియన్ మిలిటరీ సిస్టమ్స్, వార్‌ఫైటింగ్ ఎండ్ స్ట్రటిజిక్ థాట్స్, ఫ్రమ్ యాంటిక్విటీ టు ఇండిపెండెన్స్' అనే అంశం పై ఒక ప్రదర్శన ను కూడా ప్రారంభించడమైంది. దీనికి అదనం గా, 'ఉద్భవ్ కంపెండియమ్' మరియు 'ఆల్టా ఉదల్ – బైలడ్ రెండిశన్ ఆఫ్ వెస్టర్న్ ఉత్తర్ ప్రదేశ్' అనే ఒక వున్తకావిష్కరణ ను కూడా చేపట్టడమైంది.

రక్షణ శాఖ సహాయ మంత్రి తన ప్రసంగం లో 'ప్రాజెక్టు ఉద్భవ్' కార్యక్రమాని కి గాను భారతీయ సైన్యాన్ని మరియు యునైటెడ్ సర్వీస్ ఇన్‌స్టిట్యూశన్ ఆఫ్ ఇండియా (యుఎస్ఐ) ని ప్రశంసించారు. దేశం లో పురాతన గ్రంథాలు మరియు మౌఖిక సాంప్రదాయాల ను అన్వేషించి, దేశ వ్యూహాత్మక సంస్కృతి తాలూకు అమూల్యమైన భావనల ను ఆవిష్కరించాలి అనేదే 'ప్రాజెక్ట్ ఉద్భవ్' యొక్క ఉద్దేశ్యం గా ఉంది. "భౌగోళిక రాజకీయ ముఖచిత్రం ఎప్పటికప్పుడు మార్పుల కు లోనవుతోంది, మరి మన సాయుధ బలగాల కు వాటి దృష్టికోణం లో అనుకూలత ను మరియు నూతన ఆవిష్కారాల కు తావు ఇచ్చే వైఖరి తప్పనిసరి అవుతున్నది. మన ప్రాచీన గ్రంథాలు మరియు సంప్రదాయాల ను పరిశీలించి, తద్వారా ఉద్భవ్ వంటి ప్రాజెక్టు లు ఒక్క వ్యూహాత్మక సంస్కృతి పట్ల మన అవగాహన ను సమృద్ధం చేయడం ఒక్కటే కాకుండా సాంప్రదాయేతరమైన యుద్ధ తంత్రాల ను గురించినటువంటి, దౌత్యపరమైనటువంటి ఆలోచనలలో విలువైన భావనల ను కూడా అందిస్తాయి" అని ఆయన అన్నారు.

ముందు ఉన్న మార్గాన్ని గురించి శ్రీ అజయ్ భట్ తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, దేశం యొక్క రక్షణ శక్తి ఏపాటిది అనేది గుర్తించడానికి ప్రాముఖ్యాన్ని ఇవ్వవలసి ఉంది అన్నారు. ఆ శక్తి కేవలం దాని సైన్య పరాక్రమంలో మాత్రమే కాకుండా మారుతున్న పరిస్థితుల కు తగ్గట్టుగా మారే సామర్థ్యం మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ఒక శక్తి వనరు గా వినియోగించుకొనగలిగిన సైన్య సామర్థ్యం లో సైతం ఇమిడిపోయి ఉంటుంది అన్నారు. 'ప్రాజెక్టు ఉద్భవ్' వంటి కార్యక్రమాలు భారతదేశం ఆత్మనిర్భరం గా ఉండి, తన సాంస్కృతిక వారసత్వం లో గాఢం గా ఇమిడిపోయేటటువంటి భవిష్యత్తు కాలానికి దారి ని చూపే దీపం వంటివి కూడా అని ఆయన అభివర్ణించారు.

ఆత్మనిర్భర్ భారత్ భావన ఒక్క భారతీయ వస్తువుల ఉత్పాదన మరియు వాటి వినియోగాలకే పరిమితం కాదు, అది వర్తమాన కార్యాలు మరియు నిర్ణయాల లో భారతదేశ ఆలోచన విధానం మరియు విలువ ల సారాన్ని చొప్పించడానికి చిత్తశుద్ధి తో కూడినటువంటి ప్రయాసలు కూడా అని ఆయన పేర్కొన్నారు. ప్రాచీన కాలం యొక్క అమూల్యమైన జ్ఞానాన్ని దేశం సమగ్రం గా అర్థం చేసుకోవడం, దానిని ఆధునిక కాలం లోని మహత్వాకాంక్షలు మరియు విధానాల ను రూపొందించడం లో సందర్భానుసారం వర్తింప చేయడం వల్లనే వికసిత్ భారత్ యొక్క లక్ష్యాన్ని సాధించవచ్చును అని ఆయన అన్నారు.

'ప్రాజెక్టు ఉద్భవ్' బౌద్ధిక స్థాయి లో పౌర మరియు సైనిక సహకారాన్ని బలపరచి విద్య రంగ ప్రముఖుల ను, పరిశోధక విద్యార్థుల ను, మరియు సైన్య నిపుణుల ను ఒక ఉమ్మడి వేదిక వద్దకు తీసుకు వచ్చి యావత్తు దేశం అనే ఒక దృష్టికోణాన్ని పటిష్ఠపరచింది అని శ్రీ అజయ్ భట్ ప్రశంసించారు. ఈ ప్రాజెక్టు యొక్క పరిణామాలు భారతదేశ సైన్యం యొక్క వ్యూహాత్మక సామర్థ్యాల ను వృద్ధి చెందింప చేయడం ఒక్కటే కాకుండా భారతదేశం యొక్క ప్రాచీన జ్ఞానాని కి కాలాతీత ప్రాసంగికత కలదు అనే ఒక ప్రమాణాన్ని కూడా ఏర్పరుస్తాయి అని ఆయన వివరించారు.

సైన్య దళాల ప్రధాన అధికారి గా జనరల్ శ్రీ మనోజ్ పాండే యొక్క పదవీ కాలం ఉత్కృష్టం గా ఉంది అని కూడా మంత్రి ప్రశంసించారు. సంస్థ యొక్క మెరుగుదల కోసం ఆయన అనేక ప్రయత్నాలు చేశారన్నారు.

ఈ కార్యక్రమం లో సైనిక దళాల ప్రధాన అధికారి మాట్లాడుతూ, 'ప్రాజెక్ట్ ఉద్భవ్' ప్రముఖ భారతీయ విద్వాంసులు మరియు పశ్చిమ దేశాల విద్వాంసుల మధ్య తగినంత బౌద్ధిక సమావేశం గురించి వెల్లడి చేయడం తో పాటు వారి ఆలోచనలు, వారి దర్శనం మరియు దృష్టికోణం ల మధ్య ప్రతిధ్వని ని చాటుతున్నది అని కూడా ఆయన అన్నారు. ఈ ప్రయాస భారతదేశం యొక్క ఆదివాసి సంప్రదాయాల ను , మరాఠా నావికాదళం యొక్క వారసత్వం మరియు సైన్య ప్రముఖుల, విశేషించి మహిళల వ్యక్తిగత వీరత్వ భరిత కార్యాల ను అన్వేషించి క్రొత్త రంగాల లోకి విస్తరించేందుకు ప్రేరణ ను అందించింది అని ఆయన అన్నారు.

జనరల్ శ్రీ మనోజ్ పాండే మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్టు లో వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు మరియు అర్థ శాస్త్రం ల వంటి ప్రాచీన గ్రంథాల ను తీవ్రంగా శోధించడమైంది. ఇవి పరస్పర సంధానం, ధార్మికత్వం మరియు నైతిక విలువల తో నిండి వున్నాయి. వీటికి అదనం గా, ఇది మహాభారత మహాకావ్యం లోని యుద్ధాలు మరియు మౌర్యులు, గుప్తులు మరియు మరాఠా ల హయాముల లో అనుసరించినటువంటి వ్యూహాత్మక ప్రతిభ ను కనుగనడమైంది; ఈ వ్యూహాత్మక ప్రతిభ భారతదేశం యొక్క సమృద్ధమైన టువంటి సైన్య వారసత్వానికి రూపును రేఖ ను కల్పించింది" అన్నారు. ఈ కార్యక్రమం సందర్భం లో 'ఇవల్యూశన్ ఆఫ్ ఇండియన్ మిలిటరీ సిస్టమ్స్, వార్‌ఫైటింగ్ ఎండ్ స్ట్రటిజిక్ థాట్స్, ఫ్రమ్ యాంటిక్విటీ టు ఇండిపెండెన్స్' ఏర్పాటు చేసిన ప్రదర్శన లో భారతదేశం లో సైన్య వ్యవస్థల యొక్క పరిణామ క్రమానికి అద్దం పట్టడం తో పాటుగా దేశం యొక్క సైనిక సంస్కృతి పై దార్శనిక ఆధారాలను స్పష్టమైన విధం గా వివరించడమైంది. ఈ ప్రదర్శన లో కళాఖండాల ను, చేతివ్రాత ప్రతుల ను, నేశనల్ మ్యూజియమ్ యొక్క కళాకృతులు, ప్రింటులు, వ్రాతప్రతులు మరియు లఘు చిత్రాల ను ఉపయోగించడమైంది. ఈ ప్రదర్శన అందరూ చూసేందుకు గాను పది రోజుల పాటు తెరచి ఉంటుంది.

'ఉద్భవ్ కంపెడియమ్' (2023–2024) ను విశేషించి సైన్య వ్యవహారాల కోసం మరియు సామాన్య రీతి న శాసన కళ కై భారతదేశం లోని ప్రాచీన జ్ఞానం మరియు భావి విద్య కోసం ఒక రికార్డు ను సిద్ధం చేయడానికని రూపొందించడమైంది. దీనిలో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటి లో ప్రాజెక్టు ఉద్భవ్ లో భాగం గా నిర్వహించే కార్యకలాపాలు మరియు కార్యక్రమాల తాలూకు ముఖ్య అంశాల రూపం లో చేర్చడమైంది. ఇవి తరువాతి అధ్యయనాల కు ఆధారాన్ని ప్రదానం చేయడం కోసం భవిష్యత్తు లో పరిశోధన మరియు చర్చోప చర్చల ను చేపట్టడానికి ఒక ముందస్తు మార్గాన్ని కూడా చూపుతాయి.

స్టేట్ ఎండ్ వార్ క్రాఫ్ట్ పట్ల దేశం లోని ప్రాచీన జ్ఞాన భండారాన్ని పునర్నీవింపచేయడం మరియు దానిని పునర్ మూల్యాంకనం చేయడం కోసం 'ఎన్షంట్ ఇండియన్ ట్రెడిశన్స్ ఆఫ్ మిలిటరీ ఎథిక్స్ ఎండ్ కల్చర్' అంశం పై బృంద చర్చ ఆరోగ్యకరమైన రీతి న జరిగింది.

ప్రాజెక్టు ఉద్భవ్' ను 2023 అక్టోబరు 21 వ తేదీన జరిగిన ఇండియన్ మిలిటరీ హెరిటేజ్ ఫెస్టివల్ సందర్భం లో రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింహ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో యుఎస్ఐ యొక్క డిప్యూటీ డైరెక్టర్ జనరల్, మేజర్ జనరల్ శ్రీ పి.కె. గోస్వామి (రిటైర్డ్), సాయుధ దళాల లో పని చేస్తున్న సీనియర్ అధికారులు, చిరకాలానుభవం కలిగిన అధికారులు మరియు పరిశోధక విద్యార్థులు పాలుపంచుకొన్నారు.

లోక్ సభ ఎన్నికలు 2024లో భాగంగా ఏడో దశలో పోలింగ్ జరుగనున్న 8 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల లో పోటీపడనున్న 904 మంది అభ్యర్థులు

న్యూఢిల్లీ, మే 23 :లోక్ సభ ఎన్నికల ఏడో దశ లో భాగం గా 2024 జూన్ 1 వ తేదీ న 8 రాష్ట్రాల లో /కేంద్ర పాలిత ప్రాంతాల లో పోలింగ్ జరిగే 57 పార్లమెంటరీ నియోజక వర్గాల (పిసి స్) లో 904 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. ఆ 57 పార్లమెంటరీ నియోజక వర్గాల (పిసి స్) లో మొత్తం 2105 నామినేశన్ లు దాఖలు అయ్యాయి. నామినేశన్ ల దాఖలు కు 2024 మే 14 ఆఖరు తేదీ. దాఖలు అయిన అన్ని నామినేశన్ ల పరిశీలన తరువాత 954 నామినేశన్ లు చెల్లుబాటు అవుతాయి అని తేలింది.

ఏడో దశ లో , పంజాబ్ లో 13 పార్లమెంటరీ నియోజక వర్గాల కు గాను ఎక్కువ లో ఎక్కువ 598 నామినేశన్ లు చెల్లుబాటు అయ్యాయి. ఉత్తర్ ప్రదేశ్ లో 13 పిసి స్ కు 495 నామినేశన్ లు చెల్లుబాటు అయ్యాయి. బిహార్ లో 36–జహానాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం గరిష్ఠం గా 73 నామినేశన్ పత్రాల ను అందుకొంది; దీని తరువాత స్థానం లో పంజాబ్ లోని 7–లుధియానా పిసి ఉంది. అక్కడ 70 నామినేశన్ పత్రాలు చెల్లుబాటు అయ్యాయి. ఏడో దశ లో ఒక పార్లమెంటరీ నియోజక వర్గం లో బరిలో నిలచిన అభ్యర్థుల సగటు సంఖ్య ను చూస్తే, అది 16 గా ఉంది.

మతి లేని మాటలు మాట్లాడుతున్నా మాజీ మంత్రి హరీష్ రావు

– పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); మాజీ మంత్రి హరీష్ రావుమతి లేని మాటలు మాట్లాడుతున్నారనిపరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విమర్శించారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు ఎలా సోనియా గాంధీ నీ ఆహ్వానిస్తారు అని అంటున్నారు. కుటుంబ సమేతంగా సోనియా గాంధీ నివాసానికి వెళ్లి కాళ్ళు మొక్కి వచ్చారు.మీరు సోనియా గాంధీని ఏ హోదా లో ఆహ్వానిస్తారు అని మాట్లాడటం దారుణం అవివేకమన్నారు.సోనియా గాంధీ లేనిది తెలంగాణ రాలేదు.యువకుల ఆత్మహత్యలు చూసు.. ఇక్కడి బిడు బారిన ప్రాంతానికి నీళ్ళు.. నిధులు ఇవ్వాలని తెలంగాణ ఇచ్చారు సోనియా గాంధీ విమర్శలు చేయడం బాధాకరమన్నారు..రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి పోయారు.జీతాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకువెళ్ళారు.మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. సోనియా గాంధీ నీ తెలంగాణ దేవతగా ప్రజానీకం హారవిస్తున్న సందర్భం రాష్ట్రం లో ఉంది.భవిష్యత్ లో సోనియా గాంధీ గారిని విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరిస్తు న్నాం. తెలంగాణ వ్యతిరేకులకు విందు భోజనాలు ఏర్పాటు చేసినది మీరు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తులను మంత్రివర్గంలోకి తీసుకున్న ఘనత మీది. రాజీవ్ గాంధీ విమానాశ్రయానికి, ఐటీఐఆర్ లకు రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభోత్సవం చేశారు.బీజేపీ వాళు సుష్మా స్వరాజ్ గారు కూడా తెలంగాణ ఏర్పాటు విషయంలో సోనియా గాంధీ గారిని కొనియాడారు.మహేశ్వర్ రెడ్డి తన ఉనికి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని,దానిలో భాగమే కాంగ్రెస్ ప్రభుత్వం మీద బట్టకాల్చి మీద వేస్తున్నారని దుయ్యబట్టారు.ఇప్పటి వరకు ధాన్యం సేకరణ ముప్పై లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే.మహేశ్వర్ రెడ్డి కోటికి పైగా మెట్రిక్ టన్నులు అంటున్నారు.. ఇదంతా ఫాల్స్ అలిగేషన్స్.గతంలో కేసిఆర్ వరి వేస్తే ఉరి అన్నారు.ప్రధాని ఇంటి ముందు వరి ధాన్యం కుమ్మరిస్తాం కొనుగోలు చేయకపోతే అని కేసీఆర్ చెప్పి.. కేంద్ర మంత్రులను కలవకుండా.. తెలంగాణ భవన్ లో మధ్యాహ్నం రెండు గంటల వరకే దీక్ష విరమించారు.రైతు వ్యతిరేక చట్టాలకు ఛార్టెడ్ ఫ్లైట్ లో వెళ్లి ఖీూ మద్దతు ఇచ్చింది.సన్న వడ్ల తో బోనస్ ప్రారంభించి.. దొడ్డు వడ్లకు కూడా కొనసాగిస్తాం.ఎక్కడ సీఎం, మంత్రులు దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమూ అని చెప్పలేదు.మహేశ్వర్ రెడ్డి దగ్గర ఆధారాలు కాదు.. ఎన్ని టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసింది అనే డాటా నే తప్పుగా ఉంది. ఇక ఆధారాలు ఎలా ఉంటాయో అర్థం అవుతుంది.

ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద ఆధారాలు లేని అభియోగాలు

–బిజెపి నేత మహేశ్వరెడ్డి ఇప్పటికైనా ఆరోపణలు ఆపితే మంచిది

–టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవు

హైదరాబాద్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వైట్ పేపర్ లాంటి వాడు.. ఆయనపై ఇంక్ చల్లకండని బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్రెడ్డి కి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హితవు పలికారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్రెడ్డి బట్టకాల్చి మీద వేస్తుందని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద ఆయనకు ఎందుకు కోపమొచ్చిందో అర్థం కాలేదు. ఉత్తమ్ వైట్ పేపర్ లాంటి వాడు, ఆయన మీద ఇంక్ జల్లుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షపాతి, రైతు పక్షపాతి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వర్షాలు పడి ధాన్యం తడిసింది.

తడిసిన ప్రతి గింజ ప్రభుత్వం కొంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు చెప్పారు.

రైతులు, రైస్ మిల్లర్లు ఇబ్బంది పడొద్దని నష్టపోవొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది. అధికార పార్టీ మీద ప్రతిపక్ష పార్టీలు బురద జల్లడం సహజమే.. ఐదు ఏండ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా ఉంటాడని స్పష్టంచేశారు.

ఆయనను ఎవరు డిస్టర్బ్ చేయరు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మీద ఆధారాలు లేని అభియోగాలు చేస్తున్నారు. మహేశ్వర్రెడ్డి ఇప్పటికైనా ఆరోపణలు ఆపితే మంచిదని పేర్కొన్నారు.

రూ.30 లక్షల విలువైన నకిలీ విత్తనాలు పట్టివేత ..

హైదరాబాద్, మే 23 :అక్రమంగా తరలిస్తున్న నకిలీ విత్తనాలను ఎస్‌వోటీ పోలీసులు పలపన్ని పట్టుకున్నారు. నకిలీ విత్తనాలతో పాటు తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది..

కర్ణాటక నుంచి మంచిర్యాలకు వాహనంలో అక్రమంగా నకిలీ విత్తనాలను తరలి స్తున్నారనే సమాచారం మేరకు ఎస్‌వోటీ పోలీసులు జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి రాజీవ్ రహదారిపై తనిఖీలు చేపట్టారు. సుమారు రూ.30 లక్షల విలువ చేసే విత్తనాలతో పాటు రవాణ చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

కోల్ కారిడార్ ఏర్పాటు హర్షణీయం: తాండ్ర వినోద్ రావు

ఖమ్మం, మే 23 :(నేటినిజం ప్రతినిధి): సింగరేణి విస్తరించి ఉన్న నాలుగు జిల్లాలను కలుపుతూ కోల్‌కారిడార్ రైల్వేమార్గం నిర్మాణానికి ఎట్టకేలకు మార్గం సుగమమైంది. 25 ఏండ్లుగా హామీలు, సర్వేలు, ప్రతిపాదనలు, పరిశీలనలతో కాగితాలకే పరిమితమైన రామగుండం–మణుగూరు రైల్వే లైన్‌కు కేంద్ర ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసిన తరుణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే శాఖఉన్నతాధికారులకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కృతజ్ఞతలు

తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతాలైన పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను కలుపుతూ కోల్‌కారిడార్ నిర్మించాలని 25ఏండ్ల క్రితం 1999లోనే పెద్దపల్లి మండలం రాఘవాపూర్ మీదుగా మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం మీదుగా మణుగూరు వరకు రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం సర్వేలు, భూ పరీక్షలు చేసి కోల్‌కారిడార్‌గా పేరు పెట్టినప్పటికీ కేంద్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలుకు నోచుకోలేదన్నారు. ప్రస్తుత భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తెలంగాణలో రైల్వే కోల్ కారిడార్ ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అన్నారు. మణుగూరు–రామగుండం కు నూతన బ్రాడ్ గేజ్ లైన్ ఏర్పాటు కోసం త్వరితగతిన భూసేకరణ చేపట్టాలని గెజిట్ విడుదల చేయడం జరిగిందన్నారు. 2,911 కోట్ల అంచనా వ్యయంతో మణుగూరు నుంచి రామగుండం వరకు మొత్తం 207.80 కిలోమీటర్ల వరకు రైల్వే లైన్ ఏర్పాటు కానుందని తద్వారా గూడ్స్, బొగ్గు, ప్రజా రవాణా సౌకర్యం, టూరిజంకు కీలకంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పోలీసులకే టోకరా! ఎమ్మెల్యే పిన్నెల్లి మళ్లీ ఎస్కేప్

–ఇప్పటికే లుకౌట్ నోటీస్ జారీ

–ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర చెక్ పోస్టల్లో అలర్ట్

అమరావతి, మే 23 :మాచర్ల ఈవీఎంల ధ్వంసం కేసులో నిందితుడు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులకు చుక్కలు చూపుతున్నారు. అతని ఫోన్ లొకేషన్ ట్రాక్ చేసి, పట్టుకుందామని వెళ్లిన పోలీసులకు టోకరా ఇచ్చి మరీ వేరే కారులో జంప్ అయ్యారు. దీంతో అతడిపై లుకౌట్ నోటీస్ జారీ చేసి ఏపీ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, మహారాష్ట్ర, తమిళనాడు, ఏపీ, తెలంగాణ చెక్?పోస్ట్?లలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఇదిలా ఉంటే.. ఈ నెల 13న ఏపీలో పోలింగ్ జరిగిన రోజు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్వాయి గేట్ పోలింగ్ బూత్‌లో సృష్టించిన అరాచకం వీడియో సంచలనం సృష్టించింది. ఏకంగా ఏడు ఈవీఎంలను పగులకొట్టినట్లు అధికారులు స్పష్టంచేశారు. దీంతో పిన్నెల్లిపై ఏకంగా 10 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. పోలీసులు అరెస్ట్ చేస్తారన్న భయంతో పిన్నెల్లి పరారైనట్టు తెలుస్తోంది. తన సోదరుడు వెంకట్రామిరెడ్డితో కలిసి జంప్? అయినట్టు పోలీసులు తెలిపారు.

సంగారెడ్డి జిల్లా మీదుగా..

ముందు సంగారెడ్డి, తర్వాత ఇస్నాపూర్ ఫామ్ హౌస్.. ఆ తర్వాత ఇంకెక్కడ ఉన్నారనే విషయాన్ని పోలీసులు వెతుకుతున్నారు. అన్ని ఎయిర్ పోర్టులను అలర్ట్ చేశారు. పిన్నెల్లి హైదరాబాద్?లో ఉన్నారనే విషయం తెలుసుకున్న పోలీసులు.. ఇందూ విల్లాస్?కు చేరుకున్నారు. అక్కడ ఆయన ఇంటి నుంచి కారు బయటకు రాగా.. ఆ కారును ఫాలో అయ్యారు. నేషనల్ హైవే 65పై కారు స్పీడుగా వెళ్లడం గమనించి సంగారెడ్డి జిల్లా పో

దేవుడిపై ఒట్లు వేస్తే ..రైతులకు న్యాయం జరగదు.. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మే 23 :45 రోజులు గడుస్తున్న కొనుగోలు ప్రక్రియ పూర్తికాక పోవడం.. కొనుగోలు ప్రక్రియ నత్తనడకన కొనసాగుతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి. యాదాద్రి జిల్లాలోని బీబీనగర్ మండలం రాఘవపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి పరిశీలించారు. కొనుగోలు ఆలస్యం కావడానికి గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి దగ్గర రైతులు మొర పెట్టుకున్నారు. ఎప్పటికీ కొనుగోలు పూర్తి అవుతుందో తెలియడం లేదని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియలో ప్రతి దశకు కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని, .. అయినా కొనుగోలు సరిగ్గా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు కిషన్ రెడ్డి. సీఎంకు రైతులకంటే ఎన్నికలే ముఖ్యంగా మారింది అని ఆరోపించారు. మాజీ సిఎం కేసీఆర్ గతంలొ వరి వేస్తే ఊరి అన్నారని , ఇప్పుడ సిఎం రేవంత్ రెడ్డి దొడ్డు వడ్లు వేస్తే బొనస్ ఇవ్వము అంటున్నారని అన్నారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. దేవుడి మీదు ఒట్టు పెడితే రైతుకు న్యాయం జరగదని రేవంత్ కు చురకలు అంటించారు.

జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు దౌత్య పాస్‌పోర్టును రద్దు..?

న్యూఢిల్లీ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పలువురు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు చెందిన దౌత్య పాస్‌పోర్టును రద్దు చేయాలని కోరుతూ కర్నాటక ప్రభుత్వం పంపిన అభ్యర్థనను కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంఇఎ) పరిశీలిస్తోంది. ప్రజ్వల్ రేవణ్ణ డిప్లొమేటిక్ పాస్‌పోర్టు రద్దు కోరుతూ కర్నాటక ప్రభుత్వం నుంచి ఎంఇఎకు ఒక లేఖ అందినట్లు అధికార వర్గాలు గురువారం వెల్లడించాయి. ఈ లేఖను మంత్రిత్వ శాఖ పరిశీలిస్తన్నట్లు వర్గాలు తెలిపాయి. కాగా..డిప్లొమేటిక్ పాస్‌పోర్టుపై ప్రజ్వల్ రేవణ్ణ జర్మనీకి ప్రయాణించారని, ఈ పర్యటనకు రాజకీయ అనుమతి కోరలేదని ఎంఇఎ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఈనెల మొదట్లో విలేకరులకు తెలిపారు.

సివిల్ సప్లయ్ శాఖ అవినీతి, అక్రమాలపై మొహం చాటేసిన మంత్రి ఉత్తమ్

- ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే నాపై కేసు పెట్టిస్తారా...?

-సివిల్ సప్లయ్ శాఖలో జరిగే అవినీతి, అక్రమాలపై మా దగ్గర ఆధారాలు ఉన్నాయి

-మంత్రి గారు చర్చకు వస్తె నిరూపించడానికి సిద్ధంగా ఉన్నాం

-ఇదేనా ప్రజా పాలన..నిప్పులు చెరిగిన బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సివిల్ సప్లయ్ శాఖలో జరిగిన అవినీతి, అక్రమాలపై మాటాడితే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పలేక మొహం చాటేశాడని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్చించారు.గురువారం బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మేదియసమావేశం లో మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నేతగా ప్రశ్నిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయించి నాపై కేసు పెట్టిస్తారా...?ఇదేనా ప్రజా పాలన అని నిలదీశారు.సివిల్ సప్లయ్ శాఖలో జరిగిన అవినీతిపై నేను పూర్తి వాస్తవాలతో చర్చకు సిద్ధంగా ఉన్నానన్నారు.కాళేశ్వరంపై రిటైర్డ్ జడ్జితో విచారణ చేయించిన ప్రభుత్వం, సివిల్ సప్లయ్ శాఖలో జరిగిన అక్రమాలపై కూడా విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేసారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మాట్లాడేందుకు సమాధానం లేక అధికారులతో స్టేట్మెంట్ ఇప్పిస్తున్నాడని కాని మీరు నా ఆరోపణలను ఎలా రెక్టిఫై చేస్తారో చెప్పాలన్నారు.అలాంటిది కేసులు పెట్టి మొహం చాటేస్తున్నారు జగ్గారెడ్డి కి సివిల్ సప్లై శాఖ పై ఏం అవగాహన ఉంటుందని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు.నేను బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా సివిల్ సప్లై శాఖ లో అవినీతిని బయటపెట్టాను దానికి సమాధానం చెప్పకుండా పోలీసు కంప్లైంట్ లతో , అధికారుల స్టేట్మెంట్ తో సమాధానం దొరకదన్నారు.25 జనవరి న టెండర్ల కోసం కమిటీ వేశారు గైడ్ లైన్స్ కూడా ప్రిపేర్ చేశారు అదేరోజు గ్లోబల్ టెండర్లనుకు ప్రకటన చేశారు.ఒక్క రోజులోనే కమిటీ ఏర్పాటు, మీటింగ్స్, గైడ్ లైన్స్ రూపకల్పన, అదే రోజు టెండర్లకు ప్రకటన ఎలా సాధ్యం.ప్యాడీ ప్రొక్యూర్ మెంట్ కోసం మరో గైడ్ లైన్స్ తయారు చేశారు టెండర్ లలో పాల్గొనేందుకు పంజాబ్, హర్యానా నుంచి కాంట్రాక్టర్లు ముందుకు వస్తే, కొందరు అధికారులు వారిని బెదిరించారన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే...ఏప్రిల్ 18న హైదరాబాద్ లోని జలసౌలో రైస్ మిల్లర్లతో సమావేశంలో ఒప్పందాలు చేసుకున్నారు.ఎవరిని వ్యక్తిగతంగ కార్నర్ చేయాలన్న ఉద్దేశం నాకు లేదు, ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపైనే ప్రశ్నిస్తున్నాను.రూ. 216రూపాయలు అదనంగా మిల్లర్ల నుంచి వసూలు చేసింది నిజం కాదా స్థాయి కి మించి అధనపు ధాన్యం మిల్లర్ల కు ఇస్తే వారు ఎలా భరిస్తారుమిల్లర్లు బియ్యం ఇస్తామంటే డబ్బు లే ఇవ్వాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.మిల్లర్లతో మీరు బెదిరింపులకు పాల్పడింది నిజం కాదా జలసౌధాలో మీరు చేసిన అరాచకాలు బయటపెట్టాలాప్రజల కోసం ఎన్ని అవాంతరాలు ఎదురైనా భయపడేది లేదు ప్రజాసేవమీద మక్కువతో ఆస్తులు అమ్ముకుని రాజకీయాల్లోకి వచ్చాను సమాధానం చెప్పాల్సిన మంత్రి నాపై కేసులు పెట్టడం దారుణంప్రజల కోసం ఎన్ని కేసులు పెట్టిన ఎదుర్కొంటం. 23మే లోపు పూర్తి మెటీరియల్ లిఫ్ట్ చేయాలని టెండర్ లో కోరారు పూర్తి ధాన్యం లిఫ్ట్ చేయకపోతే బ్లాక్ లిస్టులో పెడతామని చెప్పారు ధాన్యం కొనుగోలు లో రూ. 800కోట్ల రూపాయల అవినీతి జరిగిందనేటితో కాంట్రాక్టర్ కు ఇచ్చిన గడువు కూడా ముగిసింది అయినా...కాంట్రాక్టర్ పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు మే 23తో గడువు ముగిసి, పూర్తి ధాన్యం కొనుగోలు చేయని బిడ్డర్ లకు ఎందుకు ఎక్స్టెన్షన్ ఇస్తున్నారు. రూ. 2259రూపాయలకు లక్షా 59వేల మెట్రిక్ టన్నుల బియ్యం అమ్మేశారు మధ్యాహ్న భోజనం, హాస్టల్ లలో విద్యార్థుల కోసం అంటూ మళ్ళీ ఎందుకు కొంటున్నారు క్వింటకు రూ. 5700లకు తిరిగి సన్నబియ్యం ఎందుకు కొన్నారు22లక్షల క్వింటాళ్ల బియ్యం కొనుగోలు చేశారు 10శాతం నూక ఉన్న బియ్యం ఓపెన్ మార్కెట్ లో రూ. 38 రూపాయలకే దొరుకుతు ంది ఇంత వ్యత్యాసం తో ఎందుకు అమ్మారు.. ఇప్పుడు ఎందుకు మళ్ళీ అధిక ధరకు కొంటున్నారాణి ప్రశ్నించారు. సివిల్ సప్లయ్ శాఖలో ఇలా జరిగిన ఎన్నో అవినీతి, అక్రమాలపై మా దగ్గర ఆధారాలు ఉన్నాయి, మంత్రి గారు చర్చకు వస్తె నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

- బీసీ ముఖ్య నాయకుల సమావేశం డిమాండ్

హైదరాబాద్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ ముఖ్య నాయకుల సమావేశం డిమాండ్ చేసింది. బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయం బాగ్ లింగంపల్లిలో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ అద్యక్షణ జరిగింది.సమగ్ర కులగణనను స్థానిక సంస్థల ఎన్నికల ముందే చేపట్టలేని పక్షంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఫలితాలను బహిర్గతం చేసి తదనుగుణంగా బీసీల రిజర్వేషన్ ను 42 శాతానికి పెంచిన పిదపే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని లేనిపక్షంలో బీసీలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. బీసీల అవకాశాలను, అభిమతాన్ని పరిగణలోకి తీసుకోకుండా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తే రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ మద్దతును కాంగ్రెస్ అభ్యర్థికి ఉపవసంహరించుకోవడానికి సైతం వెనుకాడమని తెలిపారు. .కామారెడ్డి బీసీడిక్లరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవించాలి.. 42 శాతం రిజర్వేషన్ల హామీని కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి.రిజర్వేషన్ల పెంపు లేని స్థానిక సంస్థల ఎన్నికలతో బీసీలకు తీవ్ర నష్టం కులగణన లేకుండా లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రభుత్వానికి బీసీల వ్యతిరేకత తప్పదు..రిజర్వేషన్ల పెంపుకోసం బీసీ ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు పార్టీలకతీతంగా గళం విప్పాలి.. పార్టీల అధిష్టానాలకు లేఖలు వ్రాయాలి.. బీసీల పక్షాన నిలవాలి.. విస్మరిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరిస్తూ సమావేశం డిమాండ్ చేసింది.

సాగులో విప్లవాత్మక మార్పు తీసుకురావాలి

-రైతుకు అందరం అండగా ఉండాలి

-అప్పుడే వ్యవసాయం లాభసాటిగా ఉంటుంది : నాబార్డ్ డిప్యూటీ మేనేజర్ దీప్తి సునీల్

హైదరాబాద్, మే 23 :సాగులో విప్లవాత్మక మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ నాబార్డ్ డిప్యూటీ మేనేజర్ దీప్తి సునీల్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని విస్తరణ విద్యానంస్థలో నిర్వహించిన అమ్మకందారులు, కొనుగోలు దారుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతు లాభసాటి సాగుకు అందరూ మనవంతుగా సహకరించాలని సూచించారు.

ఇతర పరిశ్రమలు అధిక ఉత్పత్తి చేసినప్పుడు బోనస్ లభిస్తోందని , వ్యవసాయ రంగంలో మాత్రం అధిక ఉత్పత్తి కారణంగా నష్టాలు భరించాల్సి రావడం దురదృష్టకరమని ఆమె అభిప్రాయపడ్డారు. త్వరగా పాడైపోయే టమాట, పూలు, కూరగాయలు , ఆకుకూరలు వంటి ఉత్పత్తుల మార్కెట్ జటిలమైన సమస్య అన్నారు. వ్యవసాయాన్ని సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సిఫారసు చేసిన మేరకు పంట సాగు, మార్పిడి విధానాలను అవలంభించాలని సూచించారు.

వాతావరణ మార్పులకు అనుగుణంగా లాభ సాటి వ్యవసాయం చేయాలన్నారు. భూసార పరీక్షలు చేయించి.. మోతాదు ఎరువులు యాజమాన్యం చేపట్టాలని పేర్కొన్నారు. కొవిడ్ నుంచి అన్ని రకాల పరిశ్రమలు మూతపడినా వ్యవసాయ రంగం మాత్రం మంచి ఫలితాలు సాధించిందని గుర్తు చేశారు. సాగు అన్ని విధాల అభివృద్ధి కావాలని విస్తరణ సంస్థ సంచాలకులు డా.జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. రైతులు తమ ఉత్పత్తులను శుభ్రం చేయడం, గ్రేడింగ్ చేయడం, ఎండబెట్టడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడితే మంచి ధర వస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులన్నీ ఆరు నెలల పాటు గిడ్డంగులలో నిల్వ చేసుకోవడానికి పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన రైతు ఉత్పత్తి దారుల సంఘాల రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీజేటీఎస్ఏయూ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా.సీమ, విస్తరణ సంచాలకులు విసుధారాణి, ఐసీఏఆర్, విస్తరణ విద్యాసంస్థ సంచాలకులు నరేందర్ రెడ్డి, డా.ఎంవీరెడ్డి, ఉపేంద్ర, చైతన్య , శైలజ పాల్గొన్నారు. మార్కెట్ ఇంటలిజెన్స్ విభాగం సయ్యద్ హుస్సేన్ , మురళి పాల్గొని పలు సూచనలు చేశారు.

తిరుపతిలో అంగరంగ వైభవంగా గోవిందుడి రథోత్సవం

తిరుపతి, మే 23 :తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీరోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. భక్తులు గోవిందనామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు.

భక్తులు అడుగడుగునా టెంకాయలు కొట్టి స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.

ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజ స్వామి, నమ్మాళ్వార్ల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

స్వర్ణరథంపై పద్మావతి అమ్మవారి దర్శనం

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వసంతోత్సవాల్లో భాగంగా గురువారం స్వర్ణరథంపై ఆశీనులైన అమ్మవారు భక్తులను కటాక్షించారు. పద్మావతి అమ్మవారి ఉత్సవ మూర్తిని అర్చకులు స్వర్ణరథంపై ఉంచి నాలుగుమాడ వీధుల్లో రథాన్ని లాగారు.

కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.

పార్వతీ బరాజ్‌ను సందర్శించిన సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందం

కరీంనగర్, మే 23 : పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల పార్వతీ బరాజ్‌నుగురువారం సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందం సభ్యులు సందర్శించారు. పుణే నుంచి వచ్చిన టీం సభ్యులు స్థానిక ఇంజినీరింగ్ అధికారులతో కలసి బరాజ్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా బరాజ్ డౌన్ స్ట్రీమ్‌ను, బరాజ్‌లోని పియర్ 60వ గేటును క్షుణ్ణంగా పరిశీలించారు. దాదాపు గంట పాటు ప్రాజెక్టులో కలియతిరిగారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న సందర్భంలో స్థానిక ఇంజినీరింగ్ అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పార్వతీ బరాజ్ సందర్శనలో బృందం సభ్యులు జేఎన్ ఎడ్లబడ్కర్, డాక్టర్ ప్రకాశ్ కే పాలే, డాక్టర్ డీజీ నాయుడుతో పాటు స్థానిక ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

రైతులను కుక్కలతో పోలుస్తారా.. వ్యవసాయ మంత్రిపై హరీశ్‌రావు ఫైర్..

హైదరాబాద్, మే 23 :వడ్లకు బోనస్ ఏమైందని అడిగితే.. వ్యవసాయ మంత్రి కొందరు మొరుగుతున్నారంటూ రైతులను కుక్కలతో పోలుస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు బాండ్ పేపర్‌పై రాసిచ్చి.. వడ్లకు బోనస్ ఇస్తామని ఇవాళ సన్నాలకు మాత్రమే ఇస్తామని ఇవాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు. ఆ రోజు మీరు రాసిచ్చిన బాండ్ పేపర్‌పై సంతకాలు పెట్టారు కదా? ఈ రోజు పీసీసీ అధ్యక్షుడు, భట్టి విక్రమార్క సంతకాలుపెట్టారు. మీరు సంతకాలు పెట్టి.. నమ్మబలికి బాండ్ పేపర్లు ఇచ్చి.. చేతుల్లో పట్టుకొని ఇవాళ వడ్లకు బోనస్ ఏమందంటే చేతులెత్తేస్తున్నారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సన్నాలకు మీరు బోనస్ ఇచ్చేది ఏందీ..

'ఎందుకు ఇవ్వరు బోనస్? ఇవాళ జగిత్యాల జిల్లాలో రైతులతో, వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడితే జిల్లా పరిధిలో 2.97లక్షల ఎకరాల్లో యాసంగిలో వడ్ల పండితే.. 2.80లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లే ఉన్నయ్. మిగితా 17వేల ఎకరాల్లో సన్నాలు సాగు చేశారు. అవి కూడా ఇంటిమందం సన్నాలు తిండిగింజల కోసం సాగు చేశారు. దానికి మీరు బోనస్ ఇచ్చేది ఏందీ? లక్ష్మారెడ్డి అనే రైతుతో మాట్లాడితే మా జగిత్యాలలో జైశ్రీరామ్ అనే సన్నవడ్లకు బయట రూ.2800-రూ.3వేలు కొనుగోలు చేస్తున్నరు. గవర్నమెంట్ ఇచ్చేది

ఏందీ? ప్రైవేటులోనే కొనుగోలు చేస్తున్నారు. అందువల్ల రూ.500 కోసం ప్రభుత్వానికి అమ్మనే అమ్మరు. ఇదంతా మోసం ఉన్నది అని రైతు లక్ష్మారెడ్డి చెబుతూ వాపోతున్నరు. వాస్తవానికి దొడ్డు రకమైతే 25-30 క్వింటాళ్లు పండుతయ్. సన్న రకాలైతే 10-15 క్వింటాళ్లు పండుతయ్. దాదాపు పది క్వింటాళ్ల వరకు దిగుబడి తక్కువ. రోగాలు, పెట్టుబడి, నెలరోజుల కాలం ఎక్కువ. మన ప్రాంతంలో రైతులు పండించేది రూపాయికి 90 పైసలు దొడ్డు రకమే ఎక్కువ. మరి సన్నాలకు బోనస్ ఇస్తామంటే.. రైతులను మోసం చేయడం, దగా చేయడం.. రైతులను గుండెలపై తన్నడం తప్ప ఇంకోటి లేదు' అన్నారు.

మిమ్మల్ని గెలిపించి ఇందుకేనా..

'బాధ కలిగించే విషయం ఏంటంటే వ్యవసాయశాఖ మంత్రి అంటరు అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని కొందరు మొరుగుతున్నరు అంటున్నరు. మరి రైతులు కూడా మొరుగుతున్నట్టేనా? ఈ రైతులే చెబుతున్నరు ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ మమ్మల్ని మోసం చేస్తున్నది. అంటే ఇవాళ రైతులను అవమానపరుస్తున్నారు. మీరిచ్చిన మాట అమలు చేయండంటే.. మొరుగుతున్నరు అని మాట్లాడుతున్నరి అంటున్నరు.. రైతులను కుక్కలు అంటున్నరా? మీరు. ఒక మంత్రి ఏమో రైతుబంధు ఎప్పుడు ఇస్తరు అంటే చెప్పుతో కొడుతా అంటడు. అయ్యా వడ్లకు ఎప్పుడు బోనస్ ఇస్తరు.. ఇది మోసం అంటే.. రైతులను పట్టుకొని కుక్కలతో పోలుస్తూ మొరుగుతున్నరు అంటున్నరు. మిమ్మల్ని ఇందుకేనా గెలిపించింది ? అంటూ నిలదీశారు.

రైతులు పోరాటానికి సిద్ధమంటున్నరు..

'రైతులందరూ ముక్తకంఠంతో చెబుతున్నరు. మేమందరం హైదరాబాద్‌కు వస్తాం. పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని చెబుతున్నరు. దీనిపై స్పందించాలి. ఇప్పుడు ఏం అంటున్నరు ? ఇప్పుడు మెల్లగా భవిష్యత్‌లో కొంటాం అంటున్నరు. ఎన్నికలకు ముందు బాండ్‌పేపర్‌పై ఏమని రాసిచ్చారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఇప్పుడు ఏమైందంటే దాటవేస్తున్నరు. ఇది మోసపూరిత ప్రభుత్వం. మొన్న లోక్‌సభ ఎన్నికల సమయంలో డబ్బాలో ఓటుపడేదాక ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడు సన్నాలకే బోనస్ ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రైతులను మోసం చేస్తున్నరు. మంత్రులు మేల్కొనాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి' అనిడిమాండ్ చేశారు.

ఎన్నికల కమిషన్‌పై అనుమానాలు వ్యక్తం చేసిన వైసీపీ నాయకులు సజ్జల, అనిల్ కుమార్ యాదవ్

అమరావతి, మే 23 :: ఏపీలో ఎన్నికల రోజున జరిగిన విధ్వంసక ఘటనలపై ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై వైసీపీ నాయకులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. 13న పోలింగ్ రోజు ఈవీఎం ధ్వంసాలు జరిగితే, 21వ తేదీన వీడియో బయటకు ఎందుకు వచ్చిందని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి , వైసీపీ నాయకుడు అనిల్‌కుమార్ యాదవ్ ప్రశ్నించారు. వేర్వేరుగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.ఎన్నికల్లో 9 చోట్ల ఈవీఎం లు పగలగొడితే, ఒక్క మాచర్ల ఎంఎల్ఏ రామకృష్ణారెడ్డి ఈవీఎం ధ్వంసం విజువల్స్ బయటికి ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు. ఒక్క వీడియో బహిర్గతంపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు.

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య

హైదరాబాద్, మే 23 :మద్యానికి బానిసై ఓ యువకుడు ఆత్మహత్యా యత్నంచేసి చికిత్స పొందుతూ మరణించిన సంఘటన అల్వాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మచ్చ బొల్లారం సాయి రెసిడెన్సికి చెందిన రాణా ప్రతాప్ సింగ్(33) సాఫ్ట్ వేర్ సంస్థలో పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసై ఉద్యోగానికి వెళ్లడం మానేశాడు. ఇతనికి భార్య, కుమారుడు ఉన్నారు.

వారం కిందట వెసవి సెలవులుకు భార్య, పిల్లలు నాందేడ్‌కు వెళ్లారు.మద్యానికి బానిసైన రాణా ప్రతాప్ సింగ్ మానసిక ఒత్తిడితో మంగళవారం తన ఫ్లాట్‌లో మద్యం సేవించి మత్తులో నీళ్లలో బ్లీచింగ్ పౌడర్ కలుపుకుని తాగాడు. తర్వాత అదే అపార్టుమెంట్‌లో ఉంటున్న బంధువుల వద్దకు వెళ్లి వాంతులు, వీరోచనాలు చేసుకున్నాడు. బంధువులు ఏమైయిందని ప్రశ్నించడంతో నీళ్లలో బ్లీచింగ్ పౌడర్ కలుపుకుని తాగానని తెలిపాడు. వెంటనే వారు చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ దవఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. తండ్రి సమీర్‌సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆధారాలు లేకుండా మాట్లాడటంలో రాహుల్ గాంధీ ఆరితేరారు : నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, మే 23 : బీజేపీ క్రోనీ క్యాపిటలిజంలో మునిగితేలుతోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు రాహుల్ గాంధీ తీవ్ర వామపక్ష వాదాన్ని అందిపుచ్చుకున్నారని అన్నారు. ఇది రెచ్చగొట్టేలా కనిపిస్తుంది..వెంటనే ఆవేశం పెంచుతుంది..రాజకీయ ప్రచారానికి ఆకట్టుకునేలా ఉంటుందని కానీ క్రోనీ క్యాపిటలిజం గురించి ఎవరు మాట్లాడుతున్నారనేది ముఖ్యమని నిర్మలా సీతారామన్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఈ పదాన్ని వాడటం విడ్డూరమని ఆమె పేర్కొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల హయాంలో క్రోనీ క్యాపిటలిజం ఉందని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రభుత్వాలకు ఇది హాల్‌మార్క్ అని అన్నారు. ఆధారాలు లేకుండా మాట్లాడటంలో రాహుల్ గాంధీ నిపుణులని ఎద్దేవా చేశారు.

బీజేపీ నేతృత్వంలో కేంద్రంలో వరుసగా మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం కొలువుతీరుతుందని నిర్మలా సీతారామన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలపై ముచ్చటించారు. గత పదేండ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలను చూసిన అనంతరం దేశ ప్రజలు మరోసారి ఆయనకు పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారని చెప్పారు.

ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి-జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నిజామాబాద్, మే 23 :తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ట్రాన్స్ జెండర్లకు నిజామాబాద్‌లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఓపి సేవలు అందుబాటులోకి వచ్చాయని, జిల్లాలోని ప్రతి ఒక్క ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండవ అంతస్తులో ట్రాన్స్ జెండర్‌ల ప్రత్యేక ఓపి క్లినిక్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు నిత్యం ఎన్నో రకాల ఆరోగ్య సమస్యల తో ఇబ్బందులు పడి ఎక్కడ తమ ఆరోగ్య సమస్యలు ఏ డాక్టర్‌కు ఏ ఆసుపత్రిలో చూపించుకోవాలో తెలియక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి కోసం చక్కని పరిష్కారం చూపే విధంగా ఈ ఓపి సెంటర్ ను ప్రారంభించడం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ ప్రతిమ రాజు సంవత్సరం పాటు ఈ క్లినిక్ కోసం ఎంతో కష్టపడి పని చేశారని వారి కష్టానికి ఈరోజు ఫలితం దక్కిందన్నారు.

జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు నిర్భయంగా ఇకనుండి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పటికీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య చెకప్ చేసుకోవాలని సూచించారు ఏ ఒక్కరు కూడా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడొద్దని ఆమె కోరారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన చికిత్స కోసం వస్తే తమ ఆరోగ్య సమస్యలు ఎక్కడ బయటపడతాయోనని కొందరు భయపడతారని అలాంటి భయపడాల్సిన అవసరం ఏమీ లేదని మీ ఆరోగ్యపరమైన వివరాలను పూర్తిగా గోప్యతను వైద్యులు, ఆసుపత్రి సూపరిండెంట్ బాధ్యత వహించి మీ వివరాలను ఎవరికి తెలియనివ్వకుండా ఉంచుతారన్నారు.

అనంతరం సూపరిండెంట్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నామని ఇకనుంచి ట్రాన్స్ జెండర్లకు కూడా ప్రత్యేకంగా ఓ పి వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆమె అన్నారు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఓ పి వైద్య సేవలు అందిస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కోటేశ్వరరావు, ట్రైనీ ఐపీఎస్ శేషాద్రి రెడ్డి, స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ స్టాఫ్, ట్రాంజెండర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రీపోలింగ్‌పై మంత్రి అంబటి పిటిషన్ కొట్టివేసిన ఏపీ హైకోర్టు

అమరావతి, మే 23 : ఏపీలోని పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజవర్గంలో రీపోలింగ్ జరపాలని మంత్రి అంబటి రాంబాబు వేసిన పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది . 236, 237, 253, 254 వార్డుల్లో టీడీపీ శ్రేణులు పోలింగ్ బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపిస్తూ అంబటి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ బూత్‌లల్లో రీపోలింగ్ జరుపాలని పిటిషన్ వేశారు. పిటిషన్‌పై గురువారం సాయంత్రం విచారణ చేపట్టిన కోర్టు అంబటి పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. అదేవిధంగా తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో కూడా రీపోలింగ్ జరపాలని వైసీపీ అభ్యర్థి మోహిత్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను సైతం కొట్టి వేసింది .

అధ్యక్ష ఎన్నికల్లో నా ఓటు ట్రంప్‌కే.. స్పష్టం చేసిన నిక్కీ హేలీ

న్యూఢిల్లీ, మే 23 :రిపబ్లికన్ పార్టీ కీలక నేత, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ కీలక ప్రకటన చేశారు. మొన్నటి వరకూ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున డొనాల్డ్ ట్రంప్ కు గట్టి పోటీనిచ్చిన హేలీ.. ఇప్పుడు ఆయనకే జై కొట్టారు. నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కే తన మద్దతు అని ప్రకటించారు. అధ్యక్ష ఎన్నికల్లో తన ఓటు ట్రంప్‌కే అని స్పష్టం చేశారు.

వాషింగ్టన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో హేలీ ఈ ప్రకటన చేశారు. 'విధానాల విషయంలో డొనాల్డ్ ట్రంప్ పరిపూర్ణంగా కనిపించడంలేదు.

ఇదే విషయాన్ని నేను చాలాసార్లు స్పష్టంగా చెప్పాను. ట్రంప్ విధానాలు సంపూర్ణంగా లేకపోయినప్పటికీ ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ మాత్రం ఓ విపత్తు. కాబట్టి నేను ట్రంప్‌కే మద్దతిస్తా. నా ఓటు ఆయనకే' అని హేలీ స్పష్టం చేశారు.

కాగా, రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో డొనాల్డ్ ట్రంప్‌కు నిక్కీ హేలీ గట్టి పోటీ ఇచ్చిన విషయం తెలిసిందే. కొన్ని నెలలపాటు ట్రంప్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రైమరీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇద్దరూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకున్నారు. దీంతో ఎన్నికల సమయంలో రిపబ్లికన్ పార్టీ రెండుగా చీలిపోతుందని అంతా ఊహించారు. అయితే, అనూహ్యంగా రెండు నెలల క్రితం అధ్యక్ష రేసునుంచి తప్పుకుంటున్నట్లు హేలీ ప్రకటించారు. ఆ తర్వాత అధ్యక్ష ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇస్తారన్న విషయంపై గత కొంతకాలంగా మౌనంగా ఉన్న హేలీ.. ఎట్టకేలకు ట్రంప్‌కే జై కొట్టారు.

విధుల పట్ల అధికారుల నిర్లక్ష్యం- సమయపాలన పాటించని వైనం



వరంగల్, మే 23 :మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలో పనిచేస్తున్న అధికారులువిధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. సమయపాలన పాటించకుండా సుదూర ప్రాంతాల నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ విధులకు ఇష్టం వచ్చిన సమయంలో హాజరు కావడంతో అధికారుల కోసం ప్రజలు పడిగా పులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేస్తామని చెబుతుంటే ఇక్కడి అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలుఅధికారుల కోసం గంటల తరబడి పడిగా అప్పులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బుధవారం ఉదయం 11 గంటలు దాటిన మండల పరిషత్ , రెవిన్యూ అధికారులు విధులకు హాజరు కాకపోవడం గమనరూపం అధికారులు ఎవరూ రాకపోవడంతో ఈ రెండు కార్యాలయాల్లో కాలి కుర్చీలు దర్శనమిస్తున్నాయి .సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలకు వచ్చిన ప్రజలు అధికారుల రాక కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తో పాటు ఏ ఒక్క అధికారి కూడా రాకపోవడంతో కార్యాలయం మొత్తం వెలవెలబోయింది. అదే పరిస్థితి రెవెన్యూ కార్యాలయంలో కూడా నెలకొంది.

ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఇక్కడే అధికారులు విధుల పట్ల ఇంతటి నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల ప్రజానీకం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విధుల పట్ల వహించే నిర్లక్ష్యం వలన ప్రజా ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్పడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మల్లూరు జనసంద్రం.. వైభవంగా లక్ష్మీ నరసింహుని కల్యాణం

హైదరాబాద్, మే 23 : రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలోని హేమాచల క్షేత్రంలో(మల్లూరు గుట్ట) పెళ్లి సందడి నెలకొంది. లక్ష్మీ నృసింహ స్వామి తిరు కళ్యాణం గురువారం అంగరంగ బ్రహ్మోత్సవాల్లో భాగంగా అయిదో రోజు ఆలయ ఇన్‌చార్జి ఈవో శెనిగల మహేశ్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు సంబురంగా జరిగాయి. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, వారి బృందంతో పాటు మల్లూరు ఆలయ పూజారుల ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

లక్ష్మీనృసింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళతాళాల నడుమ కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లతో లక్ష్మీనృసింహస్వామికి పాణిగ్రహణం (జీలకర్ర బెల్లం) నిర్వహించారు. అనంతరం మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాల కార్యక్రమం జరిగింది. స్వామి వారి తలంబ్రాల కోసం భక్తులు ఎగబడ్డారు.

జూలై 4న బ్రిటన్ సార్వత్రిక ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 23 :బ్రిటన్‌లో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీకి ఓటమి ఖాయమంటూ అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్న తరుణంలో ఆ దేశ ప్రధాన మంత్రి రిషి సునాక్ కీలక ప్రకటన చేశారు.

సార్వత్రిక ఎన్నికల తేదీలపై జరుగుతున్న ప్రచారానికి ముగింపు పలికారు. జూలై 4న దేశంలో ముందస్తు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దీనికి అనుగుణంగా త్వరలోనే పార్లమెంట్‌ను కూడా రద్దు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

ప్రధాని అధికారిక నివాసం '10 డౌనింగ్ స్ట్రీట్' వద్ద వర్షంలో తడుస్తూనే ఆయన ఈ ప్రకటన చేశారు. 'బ్రిటన్ ప్రజలు తమ భవిష్యత్తు ఎలా ఉండాలో ఎంచుకునే సమయం వచ్చింది. ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఎన్నో విజయాలను సాధించాం. దేశ ప్రజల రక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మీకు హామీ ఇస్తున్నా. దేశాధినేత కింగ్ చార్లెస్ ఎఎఎతో మాట్లాడాను. పార్లమెంట్‌ను రద్దు చేయమని అభ్యర్థించాను. ఇందుకు రాజు కూడా అనుమతించారు. జూలై 4న దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి' అని రిషి సునాక్ వెల్లడించారు. ఇక ఈ ఎన్నికల్లో విపక్ష లేబర్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి.

ఇదే టీజీఎస్‌ఆర్టీసీ కొత్తలోగో అంటూ ప్రచారం.. స్పందించిన వీసీ సజ్జనార్

హైదరాబాద్, మే 23 :తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు టీఎస్‌ఆర్టీసీ పేరును టీజీఎస్‌ఆర్టీసీగా మార్చింది. అయితే, టీసీఎస్‌ఆర్టీసీ లోగో ఇదేనంటూ సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలో ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. కొత్త లోగో విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. అధికారికంగా ఇప్పటివరకు కొత్త లోగోను సంస్థ విడుదల చేయలేదన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ కొత్త లోగో అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న లోగో ఫేక్ అంటూ క్లారిటీ ఇచ్చారు.

ఆ లోగోతో సంస్థకు ఎలాంటి సంబంధం లేదని.. కొత్త లోగోను సంస్థ రూపొందిస్తుందని ఆయన తెలిపారు. కొత్త లోగోను టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం ఇంకా ఫైనల్ చేయలేదన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు టీఎస్ ఆర్టీసీ పేరును టీజీఎస్‌ఆర్టీసీగా మారుస్తూ మంగళవారం ఆర్టీసీ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్‌ఆర్టీసీ పేరును టీజీఎస్‌ఆర్టీసీగా మార్చామని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు అధికారిక ఎక్స్ ఖాతాలు @tgsrtcmdoffice, @tgsrtchq గా మార్చామని.. సలహాలు, సూచనలతో పాటు ఫిర్యాదులను కొత్త సోషల్ మీడియా ఖాతాలో ఇవ్వాలని సూచించారు.

పసి పిల్లలను విక్రయిస్తున్న ఆర్ ఎం పీ డాక్టర్ అరెస్ట్

హైదరాబాద్, మే 23 :మూడు నెలల పసికందును అమ్ముతున్న ఆర్ ఎం పి డాక్టర్ ను మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అమ్మకం గుట్టు, ఓ స్వచ్ఛంద సంస్థ ద్వారా రట్టయ్యింది. వివరాలలోకి వెళితే అక్షర జ్యోతి ఫౌండేషన్ కి చెందిన మహిళలు తమకు ఆడిపిల్ల కావాలని కోరుతూ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రామకృష్ణ నగర్ లో ఆర్ ఎం పీ వైద్యురాలు శోభా రాణి సంప్రదించారు.. పాపను నాలుగున్నర లక్షలకు ఇప్పిస్తానని డాక్టర్ ఫోన్ ద్వారా చెప్పింది..

దీంతో పాపను కావాలనుకుంటున్న మహిళ ముందుగా 10 వేలు అడ్వాన్స్ గా చెల్లించింది.., పాపకోసం వారు క్లినిక్ కు రాగ వేరే మహిళా అక్కడకు ఓ పాపతో వచ్చి వీరికి అప్పగించింది.. దీంతో సంస్థ మహిళలు పోలీసులకు, మీడియా కు సమాచారం అందించారు. పోలీసులు చేరుకొని వీరందరిని పోలీస్ స్టేషనకు విచారణ కోసం తరలించారు. పేద కుటుంబం పిల్లలను పోషించడం కష్టమని పాల తల్లి చెప్పడంతో మానవత్వతో అమ్మాయిని పిల్లలు లేనివారికి అమ్మానని శోభరాణి వివరించింది.. దీంతో ఆమెపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు..

నాగర్ కర్నూల్ జిల్లాలో చిరుత సంచారం..జంకుతున్న జనాలు

నాగర్‌కర్నూల్ , మే 23 : నాగర్‌కర్నూల్ జిల్లాలో చిరుత సంచారం కలవర పెడుతుంది. తూడుకుర్తి గ్రామంలో చిరుత సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత సాయంత్రం తూడుకుర్తి, సర్కార్ పేట గ్రామ ప్రజలు పొలాలకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో జింకలను తరుముతూ పులి కనిపించిందని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకొని గంగారం అటవీ ప్రాంతంలో సోలార్ బోర్ల వద్దకు జింకల గుంపులు ఎక్కువగా వస్తుంటాయని ఆ జింకల కోసం నాలుగు చిరుతపులు సంచరిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. తూడుకుర్తి పరిసర ప్రాంతాల్లోకి ఒంటరిగా వెళ్లకూడదని గ్రామస్తులకు చాటింపు వేయించి అప్రమత్తం చేశారు.

ప్రయాణికులకు బిగ్ అలర్ట్.. జూన్ 30 వరకూ ఆ రైళ్లన్నీ రద్దు..

న్యూఢిల్లీ, మే 23 :రైలు ప్రయాణికులకు బిగ్ అలర్ట్? మే 27నుంచి జూన్ 30వరకూ పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారిక ప్రకటన విడుదల చేసింది. మూడో దశ పనుల కారణంగా వరంగల్, కరీంనగర్, కాజీపేట, బల్లార్షా, సిర్పూర్, బోధన్ మీదుగా వెళ్లే ట్రైన్స్ క్యాన్సిల్ చేశారు.

ఈ మేరకు 07462/63 వరంగల్-సికింద్రాబాద్ పుష్ పుల్ రైలు, 17035/36 కాజీపేట-బల్లార్షా, 07766/65 కరీంనగర్- సిర్పూర్ టౌన్, 07894 కరీంనగర్ -బోధన్ రైలు వచ్చే నెల 30 వరకూ క్యాన్సిల్ చేస్తున్నట్లు స్పష్టం చేసింది.

ఏపీలోనూ పలు రైళ్లు రద్దు..

అలాగే ఏపీలో పలు రైళ్లను రద్దుచేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో గల నిర్వహణ పనుల కారణంగా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు, మరికొన్నింటిని దారి మళ్లిస్తున్నట్లు ప్రకటించారు. 07977/07978 నెంబర్‌గల విజయవాడ-బిట్రగుంట మధ్య నడిచే ట్రైన్స్ మే 27 నుంచి జూన్ 23 వరకు రద్దు చేశారు.

వీటితోపాటు మే 27 నుంచి 31 వరకు, జూన్ 3 నుంచి 7 వరకు, జూన్ 10 నుంచి 14 వరకు.. జూన్ 17 నుంచి జూన్ 21 వరకు 17237/17238 అనే నెంబర్‌గల బిట్రగుంట-చెన్నై సెంట్రల్ ట్రైన్స్ రద్దయినట్లు తెలిపారు. గుంటూరు-రాయగడ 17243/17244 ట్రైన్స్ కూడా మే 27 నుంచి జూన్ 24 వరకు రద్దయ్యాయి. కాకినాడ పోర్ట్- విశాఖపట్నం మధ్య నడిచే 17267/17268 ట్రైన్స్ కూడా రద్దు చేశారు.

రాష్ట్రంలో అదుగంటిన శాంతిభద్రతలు - ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మే 23 : సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని.. దాడులకు బెదిరేది లేదని.. మాఫియాలను రాజ్యాంగబద్ధంగా కుప్పకూల్చే దాకా నిద్రపోనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. వనపర్తి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి గురువారం హత్యకు గురయ్యారు. హత్యాకాండపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం, మంత్రి అండతో బీఆర్ఎస్ నాయకులపై పట్టపగలే దాడులు జరుగుతున్నాయని.. ప్రాణాలకు పెను ప్రమాదం పొంచి ఉందని డీజీపీకి ఫిర్యాదు చేసిన పది రోజుల్లోనే శ్రీధర్ రెడ్డి హత్యకు గురయ్యారన్నారు.

ఇది ముమ్మాటికి రాజకీయ హత్యేనని.. తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదని పక్కా ప్లాన్ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం హత్యల సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదని.. ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. మంత్రి అండదండలతో యథేచ్ఛగా జరుగుతున్న దాడుల్లో అధికార పార్టీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిని పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగించి జైల్లో పెట్టకపోవడంతోనే ఇలాంటి వరుస హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితులతో కుమ్మక్కైతున్న కొందరు స్థానిక పోలీసు అధికారులను, ఎంతటి వారైనా సరే, వారిపై డిపార్ట్మెంటల్ ఎంక్వైరీ చేసి తప్పకుండా శిక్షించడంతో పాటు బదిలీ చేయాలన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని.. కొల్లాపూర్, నాగర్ కర్నూల్ , అచ్చంపేట నియోజవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాల్లో వెంటనే కేంద్ర బలగాలు, స్పెషల్ పోలీసు బలగాలతో పికెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాలకు ముప్పున్న బీఆర్ఎస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు వెంటనే రక్షణ కల్పించాలన్నారు.

ఆహ్వానం

దివిసీమ మణిదీపం, తెలుగు భాషోద్యమ రథసారథి,
ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి
శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారికి
తెలుగు భాషాభిమానులందరూ కలిసి నిర్వహిస్తోన్న
68వ జన్మదిన మహోత్సవం
న్యూజెర్సీ (అమెరికా) అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమై, ప్రజాసేవలోనూ,
తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణలోనూ
శ్రీ మండలి బుద్ధప్రసాద్ సేవలను ప్రస్తుతిస్తూ తీర్మానించిన సందర్భంగా

అభినందన
సుప్రసిద్ధ సాహితీవేత్త కీ.శే. శ్రీరమణ రచన
విశ్వనాథ సాహిత్య అకాడెమీ ప్రచురణ
వ్యాసరమణీయం
కృతిసమర్పణ సభ

26-05-2024 ఆదివారం ఉ॥ 10-30 గంటలకు
గాంధీ క్షేత్రం, అవనిగడ్డ, కృష్ణాజిల్లా

కృతి స్వీకారం : శ్రీ మండలి బుద్ధప్రసాద్
ఆత్మీయ అతిథులు : శ్రీ బుర్రా సాయిమాధవ్, సుప్రసిద్ధ సినీ రచయిత
'గజల్ మ్యాస్ట్రో' శ్రీ గజల్ శ్రీనివాస్, ముమ్మారు ప్రపంచ రికార్డుల కర్త
శ్రీ వి. లక్ష్మణరెడ్డి, జన చైతన్య వేదిక
శ్రీ కొప్పర్తి రాంబాబు, AGM (Retd), ఇండియన్ బ్యాంక్
గౌరవ అతిథి : శ్రీ వాసిరెడ్డి విద్యాసాగర్, VIVA-VVIT అధ్యక్షులు
'వ్యాస రమణీయం' గ్రంథ పరిచయం : శ్రీ మోదుగుల రవికృష్ణ
కార్యదర్శి, విశ్వనాథ సాహిత్య అకాడెమీ
సభానిర్వహణ : డా॥ జి వి పూర్ణచందు, ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం

తెలుగు భాషాభిమానులందరికీ ఆహ్వానం
కృష్ణాజిల్లా రచయితల సంఘం
దివిసీమ సాహితీ సమితి

అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వసతులపై అవగాహన

-వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, మే 23 :(నేటినిజం ప్రతినిధి): డిగ్రీ

చదవాలనుకునే విద్యార్థిని విద్యార్థులు అగ్రహారంలోని డిగ్రీ కళాశాలలో చేరాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల చందుర్తిలోని ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు అగ్రహారంలోని డిగ్రీ కళాశాలలోని వసతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ పూర్తి చేసిన అనంతరం డిగ్రీ చదవాలనుకునే విద్యార్థులు అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కోరారు. కళాశాలలో అన్ని వసతులతో పాటు నిష్ణాతులైన అధ్యాపకులు, కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ గ్రంథాలయం, విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానముతో పాటు వేములవాడ సిరిసిల్ల పట్టణాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంనకు సైన్స్ విభాగము నందు కొత్తగా ఫుడ్ సైన్స్, డాటా సైన్స్ కోర్సులను కూడా ప్రారంభిస్తున్నామని, మెగా జాబ్ మేళాలను నిర్వహించి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని వివిధ సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. ఉన్నత విద్యతో పాటు ఉద్యోగానికి సంబంధించిన శిక్షణ కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అకాడమిక్ ఫెస్టివల్ ప్రోగ్రాం నిర్వహించి డిగ్రీ నందు అత్యుత్తమ ఫలితాలను సాధించిన వారికి గ్రూపుల వారీగా గోల్డ్ మెడల్స్ ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేసారు. 2024-25 అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన అధ్యాపకులను ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరు శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వేములవాడ ప్రిన్సిపాల్ శ్రీ ప్రమోద్ కుమార్, లెక్చరర్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చందుర్తి ప్రిన్సిపాల్, లెక్చరర్స్, అగ్రహారం కళాశాల అధ్యాపకులు నీలం శ్రీనివాసులు, వై.నారాయణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీరు వల్లే కార్మికులు గల్ఫ్ బాట పట్టారు

-సాగు, త్రాగునీటి వసతి లేక వలసలు పెరిగాయి
-కెసిఆర్ ప్రభుత్వంలో వ్యవసాయమే జీవనోపాధిగా ఉండేది
-కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ కాలయాపన చేస్తుంది
-రైతన్న పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి
-బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

రాజన్న సిరిసిల్ల, మే 23 :(నేటినిజం ప్రతినిధి): 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సాగు తాగునీరు లేక ఈ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం కార్మికులు గల్ఫ్ బాట పట్టారని, నేడు గల్ఫ్ కార్మికుల మీద దొంగ ప్రేమ చూపిస్తూ కాలయాపన చేస్తున్నదని గురువారం మీడియా సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నారు. ముందుగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్, సీనియర్ నాయకులు తీగల రవిందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదాత కెసిఆర్ సాగునీరు, తాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చి రైతు కుటుంబాలు, గల్ఫ్ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఇంటి వద్ద వ్యవసాయం చేసుకునేలా 24 గంటల కరెంటు కూడా అందించారన్నారు. గల్ఫ్ కార్మికులు అసలు పోవడం అంటూ జరిగింది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో అని, ఈ ప్రాంతంలో జరిగిన విధ్వంసం అభివృద్ధి నిర్లక్ష్యం వల్లే అని విమర్శించారు. ఓడినా ప్రజల మధ్యే ఉండే నాయకుడు లక్ష్మీనరసింహారావు అని, ఆయనపై అనుచిత వాక్యాలు చేస్తే సహించబోమన్నారు.

అనంతరం సీనియర్ నాయకులు పోలాస నరేందర్, గడ్డం హనుమాన్లు, గంగ మహేష్ లు మాట్లాడుతూ గల్ఫ్ లో కార్మికులు అనుకోని సంఘటనలో శిక్ష అనుభవించినప్పుడు ఏ ప్రభుత్వం ఉందో తెలుసుకోవాలన్నారు. ఆరోజు గుర్తుకురాని గల్ఫ్ కార్మికుల కష్టాలు,

శిక్ష అనుభవిస్తున్న వారిని పరామర్శించని నాయకులకు ఈరోజు ఎక్కడి నుంచి వచ్చిందో ఈ ప్రేమ అని ప్రశ్నించారు. సొంత డబ్బులు వెచ్చించి, న్యాయవాదులను ఏర్పాటు చేసి, స్వదేశానికి రావడానికి కృషిచేసిన నాయకుడు కేటీఆర్ అని గుర్తు చేశారు. సాగునీటి వనరులు పెరిగాక అనేకమంది ఏళ్ల తరబడి కుటుంబాలను వీడిన వారు స్వగ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు. గల్ఫ్ సమస్యల గురించి ఎవ్వుడైనా వెళ్లొచ్చు వారి సమస్యలకు పరిష్కారం చూపించవచ్చు కానీ రైతులను ఇప్పుడు ఆదుకోకుంటే వర్షాల వలన వారి పంట నష్ట పోతుందని, లారీలు రాక వడ్లు కల్లాల దగ్గర ఉండటంతో రైతులు చాలా ఇబ్బందులకి గురవుతున్నారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో మీకు తగిన గుణపాఠం చెబుతారన్నారని హెచ్చరించారు. రైతన్న పండించిన ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కటకం మల్లేశం, కౌన్సిలర్ జోగిని శంకర్, నాయకులు వాసాల శ్రీనివాస్, చీటి సంధ్యారాణి, సయ్యద్ బాబా, అంజాద్ పాషా, రాకేష్, మైలారం రాము, హరీష్ గౌడ్, ఫర్వీజ్, ఆసద్ లు ఉన్నారు.

కామ్రేడ్ సామల మల్లేశం సంతాప సభకు తరలిరావాలి

-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

రాజన్న సిరిసిల్ల, మే 23 :(నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల భీమయ్య నగర్ లో జూన్ 3న జరిగే కామ్రేడ్ సామల మల్లేశం ఏఐటి యూసీ సంతాప సభకు అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల, ఏఐటిసి అనుబంధ సంఘాలు, సిపిఐ నాయకులు తరలిరావాలని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంతాప సభకు కామ్రేడ్ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, సిపిఐ నాయకులు నరసింహులు, రాజు, దేవరాజు, మల్లేశం, ఏఐటిసి నాయకులు పెంట శీను, కోరప్ప క్రాంతి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

-అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ప్రదాన కార్యదర్శి మేరుగు బాబు యాదవ్

హన్మకొండ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఈనెల 27న జరగబోయే నల్లగొండ, వరంగల్,ఖమ్మం పట్టబద్దుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో ఉన్న ప్రశ్నించే గొంతుక బీసీల ఏకైక ఆశా కిరణం తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బీసీల సంక్షేమానికి చేయూత నివ్వాల్సిందిగా యాదవ మరియు అన్ని బీసీ వర్గాల పట్టభద్రు

లకు అఖిల భారతీయ యాదవ మహాసభ జాతీయ ప్రదాన కార్యదర్శి,బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మేరుగు బాబు యాదవ్విజ్ఞప్తి చేశారు. పెద్దల సభలో కూడా అవకాశాలన్నీ అగ్రకులాలకే కట్టబెట్టడం ఆపేసిన నాడు మాత్రమే తెలంగాణలో బీసీ వర్గాలకు సంపూర్ణ సంక్షేమం జరుగుతుందని పేర్కొన్నారు. అందుకు దోహదపడే ఈ ఎన్నికను సద్వినియోగం చేసుకొని బీసీల ఆశాజ్యోతి అయిన తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ముకులిత హస్తాలతో మేరుగు బాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు

సీఎం చెప్పినా ధాన్యం కొనరా..

కొనుగోలు కేంద్రం సిబ్బందిపై రైతులు ఆగ్రహం

సంగారెడ్డి, మే 23 : కాంగ్రెస్ పాలనలో రైతులు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు. రోజుకో సమస్యతో విలవిల్లాడిపోతున్నారు. తాజాగా తడిసిన ధాన్యం కొనడం లేదని సంగారెడ్డి మండలంలోని కులబ్‌గూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం రైతులకు, కేంద్రం సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. చింతలపల్లిలో నిర్వహించాల్సిన కొనుగోలు కేంద్రాన్ని ఆ గ్రామంలో స్థలం అనుకూలంగా లేకపోవడంతో మండలంలోని కులబ్‌గూర్ గ్రామంలో ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తున్నారు. గురువారం పలువురు రైతులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా, మ్యాచర్ రాదని, ఇక్కడే ఆరబెడితే ఎండిన తర్వాత ఆ ధాన్యం కాంటా వేస్తామని సిబ్బంది చెప్పడంతో రైతులు కోపోద్రక్తులయ్యారు. తడిసిన ధాన్యాన్ని కొనాలని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే చెప్పినా మీరెందుకు కొనడం లేదని కొనుగోలు కేంద్రం సిబ్బందిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అక్కడే ఉన్న ఇతర రైతులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆ రైతులు వినిపించుకోలేదు. ఇప్పుడే తమ ధాన్యం కొనుగోలు చేయాలని ఆ రైతులు పట్టుపట్టారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రైతులు, కొనుగోలు కేంద్రం సిబ్బందికి తోటి రైతులు నచ్చజెప్పడంతో కొద్దిసేపటి తర్వాత సమస్య సద్దుమణిగింది.

ఏకంగా ఆస్పత్రి లోని ఎమర్జెన్సీ వార్డుకు దూసుకొచ్చిన పోలీస్ వాహనం

- వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడిని అరెస్ట్

రిషికేశ్ మే 23 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడిని అరెస్ట్ చేసేందుకు పోలీస్ వాహనం ఏకంగా ఆస్పత్రి లోని ఎమర్జెన్సీ వార్డుకు దూసుకొచ్చింది. ఎయిమ్స్ రిషికేశ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారాయి. సర్జరీ యూనిట్‌లో విధుల్లో ఉన్న సమయంలో నర్సింగ్ ఆఫీసర్ తనను లైంగికంగా వేధించారంటూ రెండు రోజుల క్రితం ఒక జూనియర్ డాక్టర్ ఆరోపించారు. అతడు తనకు అసభ్యకర సందేశాలు పంపినట్టు ఆమె పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై ఇతర వైద్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడిని తొలగించాలంటూ నిరసన చేపట్టారు. ఈ నేపథ్యం లోనే నర్సింగ్ ఆఫీసర్‌ను అరెస్టు చేసేందుకు పోలీస్‌లు రాగా,బయట ఆందోళన చేస్తున్న సిబ్బందిని చూసి తమ వాహనంతో నేరుగా ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లిపోయారు. అనంతరం అతడిని అదుపు లోకి తీసుకున్నారు. పోలీస్ వాహనం లోపలికి వెళ్తున్న వీడియోలో బెడ్ల పై పేషెంట్లు కనిపించారు. ఎన్‌యూఏ వస్తుండగా, కొందరు భద్రతా సిబ్బంది అది వెళ్లడానికి దారిని సిద్ధం చేశారు. అలాగే నిందితుడిని అరెస్ట్ చేసినప్పుడు పోలీస్‌లు అక్కడి వైద్యులను అదుపు చేయడం ఆ దృశ్యాల్లో కనిపించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇలా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన నేపథ్యంలో ఎయిమ్స్ యాజమాన్యం అతడిపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆ శిక్ష సరిపోదని వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్లు వ్యక్తమయ్యాయి.

డ్రింక్‌ప్రైమ్ ప్రీమియర్ లీగ్' ప్రారంభం

హైదరాబాద్, మే 23 : భారతదేశంలో వాటర్ ప్యూరిఫైయర్ పరిశ్రమలో సుదీర్ఘకాలంగా ఉన్న డ్రింక్ ప్రైమ్ 'డ్రింక్‌ప్రైమ్ ప్రీమియర్ లీగ్' డీపీఎల్ పేరుతో మెగా క్రికెట్ ఈవెంట్‌ను ప్రారంభించింది. క్రికెట్‌ను ఇష్టపడే వారు ఎవరైనా ((డ్రింక్‌ప్రైమ్ సబ్‌స్క్రైబర్/సబ్‌స్క్రైబర్ కానివారు), ఆరుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఆటగాళ్లతో కూడిన జట్టును కలిగి ఉన్నవారు రిజిస్టర్ చేసుకోవచ్చు. ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ రిజిస్ట్రేషన్ జూన్ 5న ముగుస్తుంది. జూన్ 9, 2024 (ఆదివారం) హైదరాబాద్‌లో జరిగే ఫైనల్‌లో షార్ట్‌లిస్ట్ చేయబడతారు. సొంత క్రికెట్ జట్టుతో ట్రోఫీని గెలవడానికి సిద్ధంగా ఉన్న వారు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. లక్ష రూపాయల ప్రైజ్ మనీ కలదు. అత్యుత్తమ బ్యాట్స్‌మన్, బౌలర్ ఒక్కొక్కరికి రూ. పది వేల

రూపాయలు ఇవ్వనున్నారు. భారతదేశపు మొదటి ఇంటర్ - అపార్ట్‌మెంట్/ ఇంటర్ - లోకాలిటీ క్రికెట్ టోర్నమెంట్ ఇది. డీపీఎల్ అనేది వన్ డే క్రికెట్ టోర్నమెంట్ మాత్రమే కాదు. షార్ట్‌లిస్ట్ చేయబడిన జట్ల కుటుంబాలకు ఉచితంగా పిక్నిక్ కూడా ఉంటుంది. ఈవెంట్‌లో పిల్లల కోసం ఉత్తేజకరమైన కార్యకలాపాలు ఉంటాయి. వృద్ధుల కోసం గేమ్‌లు ఉన్నాయి. మెగా ఈవెంట్ జరిగే ప్రదేశానికి ఉచిత ప్రయాణం కలదు. మ్యాచ్ ఆడేందుకు అవసరమైన సామగ్రిని అందజేయను న్నారు. డీపీఎల్లో భాగం కావడానికి జట్టును ఉచితంగా నమోదు చేసుకోవడానికి ఈ లింక్‌ని క్లిక్ చేయండి : : http://drinkprime.in/lp124DPL

క్లీన్ అండ్ క్లీయర్ "పింపుల్ హి తో హై" అనే కేంపెయిన్ తో ఉత్సాహం

మెరుగైన క్లీన్ అండ్ క్లీయర్ ఫోమింగ్ ఫేస్ వాష్ తో 1 వారం లో మొటిమాలు దూరం

హైదరాబాద్, మే 23 : చర్మం యొక్క ఆత్మవిశ్వాసమే అంతా అని మాకు అర్థం అయ్యింది. మీ చర్మం చక్కగా ఉన్నప్పుడు మీరు రాణి అని మీరు అనుకుంటారు. కానీ మొటిమ రావడం వల్ల యువత యొక్క శత్రువు ఆ సంతోషాన్ని దూరం చేస్తుంది మరియు అన్ని ప్రణాళికలను ఆగిపోయేతట్టు చేస్తుంది! క్లీన్ అండ్ క్లీయర్, అనేది భారత దేశం యువత కి ఒక ఉత్తేజసకరమైన బ్రాండ్. దీని యొక్క ఆధునిక డిజిటల్ చిత్రం 'పింపుల్ హి తో హై' అనే అనే కొనసాగుతున్న కేంపెయిన్ లో భాగమే. బ్రాండ్ యొక్క హామీ ని పొందుపరుస్తూ కొత్త డిజిటల్ చిత్రం తాజా ఆలోచన ని తీసుకు వస్తుంది మరియు యువతి యువకులలో నల్లదనాన్ని మెరుగుపరుస్తూ ఊహించని మార్పులను తెస్తూ వారు ప్రాధాన్యత ని ఇచ్చే వాటి వైపు దృష్టి పెట్టడం కొనసాగించేలా చేస్తుంది. కొత్త డిజిటల్ కేంపెయిన్ యువత జీవితంలో మొటిమాల వల్ల వచ్చే నష్టాల గురించి హైలెట్ చేస్తుంది. మొటిమలు ఎప్పటికప్పుడు అనుకోకుండా వస్తూ ఉంటాయి అవి యువతుల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. అటువంటి గందరగోళ పరిస్థితుల మధ్య, క్లీన్ అండ్ క్లీయర్,అనేది యుక్తవయస్సులో మొటిమలు సహజమైన భాగమని నమ్ముతుంది మరియు మొటిమలు ఒక యువతికి బాధను లేదా ఆందోళనను కలిగిస్తాయనే భావనను సవాలు చేస్తుంది.యువత ఎన్నడూ చూడని ఆశ్చర్యలను జీవితం లో కోల్పోకుండా అనుభవించవచ్చు అని కెన్వ్వు, అత్యవసర ఆరోగ్యం మరియు చర్మ ఆరోగ్య వైస్ ప్రెసిడెంట్ మరియు వ్యాపార విభాగ హెడ్ మనోజ్ గేడ్గిల్ అన్నారు. "మా చివరి కేంపెయిన్ యువత యొక్క మొటిమల సామజిక ఉద్రేకానికి సమాధానం చెప్పి ఈ ఆలోచన ని ముందుకు నడిపించారు మరియు ఈ మొటిమాల సవాలు ని వివరించారు. మేము యువత కి వారి ఆత్మ విశ్వాసాన్ని తిరిగి ఇవ్వాలి అనుకుంటున్నాం మరియు వారికి మొటిమ అనేది ప్రతీదానికి అంతం కాదు అని చూపించాలి అనుకుంటున్నాం అని డి డి బి ముద్ర గరొప్ప యొక్క బృంద సృజనాత్మక డైరెక్టర్, హర్షదా మీనన్ అన్నారు.

ఈనెల 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు..హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఫార్మాలిటికా ఎక్స్‌పో

హైదరాబాద్, మే 23 : భారతదేశంలోని ప్రముఖ ఫార్మాస్యూటికల్ హబ్ హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈనెల 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఫార్మాలిటికా ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ తెలిపారు. ఈ ఎక్స్‌పోలో ఫార్మా మెషినరీ, ప్యాకేజింగ్, ల్యాబ్ ఎనలిటికల్, క్లీన్‌రూమ్, ఫార్మా ఇంగ్రీడియెంట్స్ విభాగాలలో తాజా ఆవిష్కరణలు, వ్యాపార అవకాశాలను ప్రదర్శించడానికి కీలకమైన వ్యాపార వేదిక ఇదన్నారు. పరిశ్రమల ప్రముఖులు, ఆవిష్కర్తలు, వాటాదారులను ఏకతాటి పైకి తీసుకువస్తుందన్నారు. పార్టిసిపెంట్లు నెట్‌వర్కింగ్‌లో నిమగ్నమై ఉంటారన్నారు. ఫార్మాస్యూటికల్ రంగాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి ఇది ఎంతగానో ఉపకరించనుందని తెలిపారు. ఇది పదో ఎడిషన్ అన్నారు. ఈ ఫార్మాలిటికా 2024లో దేశవ్యాప్తంగా ఉన్న వెయ్యికి పైగా బ్రాండ్‌లను ప్రదర్శించే రెండు వందలకు పైగా ఎగ్జిబిటర్‌ల భాగస్వామ్యాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఇందులో ప్లైండర్ ఎలక్ట్రిక్, ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీ, నికోమాక్ తైకిషా క్లీన్ రూంసాట్, క్లీన్ రూంసెంట్, ఇన్‌స్ట్రుమెంట్స్ కంపెనీ, అమీ పాలిమర్ తదితర ఉన్నాయన్నారు. ఈ ఈవెంట్ బీడీఎంఏఐ, ఎఫ్ఓపీఈ, తెలంగాణ లైఫ్ సైన్సెస్ తదితర అసోసియేషన్‌ల మద్దతును పొందిందన్నారు. వికసిత్ భారత్ ఆర్థిక బ్లూప్రింట్‌లోని ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల వృద్ధి విలువ ఆధారిత ఆవిష్కరణ, పరిశోధన, ప్రపంచ సరఫరా గొలుసుపై ఆధారపడి ఉంటుందన్నారు. నేషనల్ పాలసీ ఆన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ ఫార్మా మెడ్‌టెక్ సెక్టార్, ఆయుష్మాన్ భారత్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాలు పరిశోధన సామర్థ్యాలను మెరుగుపరచడానికి, ఆరోగ్య సంరక్షణ యాక్సెస్‌ను విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఔషధాలపై ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ ఏడాది మధ్యంతర బడ్జెట్‌లో రూ. 90,658.63 కోట్లకు చేరుకోవడం, గతంతో పోలిస్తే 12.6 శాతం పెరుగుదల, రూ. ఎఫ్వై25లో బల్క్ డ్రగ్ పార్క్‌లను ప్రోత్సహించడానికి 1,000 కోట్లు కేటాయించడం నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. 2047 నాటికి యూఎస్ 450 బిలియన్ల డాలర్లకు చేరుకోవాలనే లక్ష్యంతో ఉందన్నారు. పరిశ్రమ ఆర్థిక వృద్ధికి, ఉపాధి అవకాశాలకు ఆజ్యం పోస్తుందన్నారు. ఆర్ డ డీ ప్రక్రియలను విప్లవాత్మకంగా మార్చడానికి డేటా అనలిటిక్స్, ఏఐ/ఎంఎల్ వంటి డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించుకుంటుందని తెలిపారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు
తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్

ఆహ్వానం

మాతృమూర్తి శ్రీమతి కోడూరు శాంతమ్మ స్మారక
బాల సాహిత్య సమ్మేళనం
2024 మే 29, 30 తేదీల్లో

వేదిక : డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం
తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణం
తిలక్‌రోడ్, అబిడ్స్, హైదరాబాద్

మొదటి సదస్సు
మధ్యాహ్నం 2 గంటలకు
'బడిలో తెలుగు భాష' చర్చా గోష్ఠి
విశిష్ట అతిథి
డా. దాసరి వెంకట రమణ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
అధ్యక్షులు
డా. వి.ఆర్. శర్మ ప్రముఖ బాలసాహితీవేత్త
పాల్గొనే ప్రముఖులు
శ్రీ బద్రి కూర్మారావు, శ్రీ కూకట్ల తిరుపతి, శ్రీ సయ్యద్ షఫీ, డా. బిట్నాల దేవేంద్రప్ప, శ్రీ గోపగాని రవీందర్, శ్రీ చక్రవర్తుల శ్రీనివాస్, శ్రీ పుల్లా రామాంజనేయులు, శ్రీమతి త్రిపురారి పద్మ, శ్రీ అక్షరం ప్రభాకర్, డా. శారదా హన్మాండ్లు, శ్రీమతి జి. శ్రీమతి, శ్రీ అరుణ బట్టువార్, డా. తూర్పింటి నరేష్ కుమార్, శ్రీ శీలం భద్రయ్య, శ్రీ కొండూరు పోతన, శ్రీమతి బాలబోయిన రమాదేవి, శ్రీ గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ
సమన్వయ కర్త : డా. ఉప్పల పద్మ అధ్యాపకులు,రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి

సాయంత్రం 4 గంటలకు
రెండవ సదస్సు
"పత్రికలు - బాలసాహిత్యం' చర్చా గోష్ఠి
అధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు 'నేటి నిజం' సంపాదకులు
విశిష్ట అతిథి : శ్రీ మణికొండ వేదకుమార్ 'బాల చెలిమి' సంపాదకులు
పాల్గొనే బాలల పత్రిక సంపాదకులు, పత్రికా రచయితలు
శ్రీ టి. వేదాంత సూరి (మొలక), శ్రీ పొత్తూరి సుబ్బారావు (సాహితీ కిరణం), శ్రీ యన్.కె. బాబు (నాని), డా. నెమిలేటి కిట్టన్న (బాలల నేస్తం), శ్రీ రాజా (చెకుముకి), శ్రీమతి రత్నమాధవి (గదుగ్గాయి), శ్రీ ప్రభాకర్ (చంపక్), శ్రీ కంతేటి చంద్రప్రతాప్, డా. బి. మనోహరి (మూసి)
సమన్వయకర్త : శ్రీ కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి ప్రముఖ బాలసాహితీవేత్త

సాయంత్రం 6 గంటలకు
మూడవ సదస్సు
'కథ చెప్పే కళ'
అధ్యక్షులు
శ్రీ చొక్కాపు వెంకటరమణ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
విశిష్ట అతిథి
శ్రీమతి కన్నెగంటి అనసూయ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
పాల్గొనే కథకులు
డా. ఎం. హరికిషన్, శ్రీమతి మనోజ, శ్రీమతి సమ్మెట ఉమాదేవి, శ్రీ ఎన్నవెల్లి రాజమౌళి, శ్రీమతి దివ్య, శ్రీ టి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ వంగపల్లి పద్మ, శ్రీమతి ఎ. ప్రమీల, శ్రీమతి కృష్ణ చైతన్య
సమన్వయ కర్త : శ్రీమతి రమాదేవి కులకర్ణి ప్రముఖ కవయిత్రి

30వ తేది ఉదయం 10గంటకు
నాల్గవ సదస్సు
"లలిత కళా పరిచయం"
అధ్యక్షులు : శాంతా రావు బాల వికాసకారులు
విశిష్ట అతిథి : డా. జి. అమృతలత విద్యావేత్త, ప్రముఖ రచయిత్రి
ప్రసంగాంశాలు - వక్తలు
సంగీతం - శ్రీమతి మాదభూషిణి రాజ్యలక్ష్మి సంగీత విద్వాంసురాలు
నృత్యం - కోకా విజయలక్ష్మి ప్రముఖ నర్తకి, నాట్యగురువు
నాటకం - శ్రీ బిచరాజు శ్రీధర్ ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు
చిత్రలేఖన శిల్పకళ - శ్రీ జె. వెంకటేశ్వర్లు (జెవి) ప్రముఖ చిత్రకారులు, జెఎన్టీయూ అధ్యాపకులు
జానపద కళలు - శ్రీ గజవెల్లి ఈశ్వర్ తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల అధ్యాపకులు
సమన్వయకర్త : శ్రీ కోకిల నాగరాజు అధ్యాపకులు, కళాకారులు

మధ్యాహ్నం 12 గంటలకు
ఐదవ సదస్సు
"బాల సాహిత్యం - ప్రమాణాలు"
అధ్యక్షులు : శ్రీమతి ముంజులూరి కృష్ణకుమారి ప్రముఖ బాలసాహితీవేత్త
విశిష్ట అతిథి: శ్రీమతి మాదభూషి లలితా దేవి కన్వీనర్, మాదభూషి రంగాచార్య స్మారకట్రస్టు
పాల్గొనే బాలసాహితీవేత్తలు
శ్రీ టి.వి. రామకృష్ణ, శ్రీ పుప్పాల కృష్ణమూర్తి, డా. గంగిశెట్టి శివకుమార్, డా. బి.వి.ఎన్. స్వామి, డా. కందేపి రాణి ప్రసాద్, శ్రీ పైడిమర్రి రామకృష్ణ, డా. సిరి, శ్రీ మాచిరాజు కామేశ్వరరావు, డా. సాగర్ల సత్తయ్య, శ్రీ ఆర్.సి. కృష్ణస్వామి, శ్రీ ఉండ్రాళ్ళ రాజేశం, శ్రీ కొత్తపల్లి సురేశ్
సమన్వయకర్త : డా. అమరవాది నీరజ బాల సాహితీవేత్త
భోజన విరామం

ఆరో సదస్సు
మధ్యాహ్నం 2.30 గంటలకు
"బాల సాహిత్యం - గ్రంథాలయాలు"
అధ్యక్షులు : శ్రీ సి.ఎ. ప్రసాద్ బాల సాహితీవేత్త
విశిష్ట అతిథి : శ్రీ శీల అవిలేను స్వచ్ఛంద గ్రంథాలయ నిర్వాహకులు
పాల్గొనే బాల సాహితీవేత్తలు, గ్రంథాలయ నిర్వాహకులు
డా. వాసరవేణి పర్శరాములు, శ్రీ కిలపర్తి దాలినాయుడు, శ్రీ డి. ప్రవీణ్ శర్మ, శ్రీ కూచిమంచి నాగేంద్ర, శ్రీ కందుకూరి భాస్కర్, శ్రీ పోరెడ్డి అశోక్, శ్రీ రాచర్ల రమేష్, శ్రీ మెండు మహేశ్వర్, శ్రీ ఎస్. వెంకటనారాయణ, శ్రీమతి గద్వాల కిరణ్ కుమారి, శ్రీమతి సబ్